


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
ఫిబ్రవరి 17, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# అనుమానాలొద్దు.. సలహాలివ్వండి



కులగణన తీర్మానంపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి

ప్రతిపక్షాలు మా చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదు

అన్ని వర్గాల సమగ్ర సమాచార సేకరణతోపాటు బీసీ కులగణన చేస్తాం

పాలితులను పాలకులను చేయాలన్నదే మా తపన



హైదరాబాద్ వార్తమిర్రర్: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాలకు సంబంధించిన సమగ్ర సమాచారం కోసం ఇంటింటి సర్వే చేస్తూనే బీసీల అభ్యున్నతి లక్ష్యంగా ఆ వర్గానికి సంబంధించిన కుల గణన చేయటానికి శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానంలో తమ చిత్తశుద్ధిని ప్రతిపక్షాలు శంకించాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పాలితులను పాలకులను చేయడానికే తమ తపన అని వ్యాఖ్యానించారు. గతంలో యూపీఏ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి చేపట్టిన చర్యల తరహాలోనే రాష్ట్రంలో బలహీన వర్గాల అభ్యున్నతికి ఉపయోగపడే గొప్ప నిర్ణయమైనందున దాన్ని మరింత మెరుగ్గా నిర్వహించేందుకు సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. శుక్రవారం శాసనసభలో ప్రవేశపెట్టిన కులగణన తీర్మానంపై చర్చలో భాగంగా బీఆర్ఎస్ సభ్యులు లేవనెత్తిన సందేహాలపై సీఎం వివరణ ఇచ్చారు.

**అండగా ఉండాలంటే లెక్కలు తెలియాలని సుప్రీం చెప్పింది**

ఈ తీర్మానంపై సలహాలు సూచనలు ఇవ్వటం కంటే అనుమా నాలు లేవనెత్తడం ద్వారా ఈ అంశాన్ని పక్కదోవ పట్టించటంతో పాటు ప్రజల్లో సందేహాలు రేకెత్తించేలా ప్రధాన ప్రతిపక్ష సభ్యులు వ్యవహరిస్తున్నారు. యూపీఏ%--%1 హయాంలో మైనారిటీల అభ్యున్నతి కోసం చర్యలు చేపట్టాలని నిర్ణయించి జస్టిస్ రాజేందర్ సచార్ కమిటీ వేశారు. దాని సిఫారసుల ఫలితంగా ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కనీవినీ ఎరుగని రీతిలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పుడు



## నీటిపారుదలపై శ్వేతపత్రం!

హైదరాబాద్ వార్తమిర్రర్: రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం శాసనసభలో నీటిపారుదల రంగంపై శ్వేతపత్రం విడుదల చేసే అవకాశమున్నట్టు సమాచారం. నీటిపారుదలపై శ్వేతపత్రం విడుదల చేస్తామని ప్రభుత్వం కొద్దికాలంగా చెబుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఈ మేరకు ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారమే దీనిని విడుదల చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. గత పదేళ్లలో సాగు నీళ్లివ్వడానికి కాకుండా కేవలం కాంట్రాక్టర్లకు పనులు అప్పగించడం కోసమే ప్రాజెక్టులు చేపట్టారని ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ అంశాలతో పాటు కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, కేఆర్ఎంబీకి కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతను శ్వేతపత్రంలో పొందుపరుస్తున్నట్టు తెలిసింది. దీనిపై స్వల్పకాలిక చర్చను పెట్టాలని కూడా ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. మరోవైపు కులగణన తీర్మానాన్ని కూడా ప్రభుత్వం శుక్రవారం శాసనసభలో ప్రవేశపెట్టనుంది. వాస్తవానికి ఈ తీర్మానాన్ని గురువారమే సభలో ప్రవేశపెట్టాలని సర్కారు భావించింది. అయితే బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సుదీర్ఘంగా సాగడంతో వీలు కాలేదు. దీంతో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు.




## కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు

కేసీఆర్‌పై క్రిమినల్ కేసు పెట్టాలి

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

## కాంగ్రెస్ తెల్లమొఖం.. నీటిపారుదల చర్చపై నాడూ నేడూ కాంగ్రెస్ తీరిదే..!



విపక్షం సిద్ధం.. అధికారపక్షం పరార్

విపక్షంలో 'ప్రిపేర్ కాలే'!.. ప్రభుత్వంలో 'ప్రిపేరై రాలే'!!

ఇరిగేషన్‌పై శ్వేతపత్రమని అధికారపక్షం మొదట హడావుడి

చర్చ జరుపకుండానే యూటర్న్.. సభ నేటికి వాయిదా

చర్చించాల్సిందేనని బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల పట్టు

ఎందుకు చర్చించరో చెప్పాలని నిలదీసిన హరీశ్‌రావు



# భారత్‌లోకి జర్మనీ బస్సులు.. ఎక్కడికైనా రూ.99 టికెట్!







జర్మనీ రవాణా సంస్థ ఫ్లిక్స్‌బస్ భారత్‌లోకి అడుగు పెడుతున్నట్లు ప్రకటించింది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద అతిపెద్ద బస్ మార్కెట్ అయిన భారత్‌లో ప్రయాణికులకు తక్కువ ధరకే మెరుగైన ఇంటర్‌సిటీ ప్రయాణ అనుభవాన్ని అందించనున్నట్లు వెల్లడించింది. దేశంలో మొదటగా న్యూఢిల్లీ, హిమాచల్, జమ్ము కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, యూపీ అంతటా ఉన్న ప్రధాన నగరాలు, మార్గాలను కలుపుతూ ఫ్లిక్స్‌బస్ సర్వీసులు నడపనుంది. ఈ బస్సులు ఫిబ్రవరి 6 నుంచి ప్రారంభం కానున్నాయి.

**టికెట్ రూ.99**

లాంచింగ్ ఆఫర్ కింద ప్రారంభ రూట్‌లలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా రూ. 99 లకే టికెట్‌లు అందించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. నార్త్ ఇండియాలోని ఢిల్లీ నుంచి అయోధ్య, చండీఘర్, జైపూర్, మనాలి, హరిద్వార్, రిషికేశ్, అజ్మీర్, కత్రా, డెహ్రాడూన్, గోరఖ్‌పూర్, వారణాసి, జోధ్‌పూర్, ధర్మశాల, లక్నో, అమృత్‌సర్ వంటి అన్ని ప్రముఖ ప్రాంతాలకూ ఈ బస్సులు నడుస్తాయి. ఫ్లిక్స్‌బస్ సమగ్ర నెట్‌వర్క్‌లో 59 స్టాప్‌లు, మొత్తం 200 కనెక్షన్‌లు ఉంటాయి.

**అన్నీ ప్రీమియం బస్సులు**

జర్మనీకి చెందిన ఫ్లిక్స్‌బస్ సర్వీస్ ప్రత్యేకంగా %దీూ%6 ఇంజిన్‌లతో కూడిన ప్రీమియం బస్ మోడల్‌లను నిర్వహిస్తుంది, కఠినమైన ఉద్గార నిబంధనలకు కట్టుబడి పర్యావరణ సుస్థిరతను పెంపొందిస్తుంది. "ఫ్లిక్స్‌బస్‌ను ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద బస్ మార్కెట్‌లలో ఒకటైన భారత్‌కి విస్తరించడం సంతోషిస్తున్నాం. ఇది మాకు 43వ దేశం. అందరికీ సుస్థిరమైన, సురక్షితమైన, సరసమైన ప్రయాణ ఎంపికలు అందిస్తాం" అని ఫ్లిక్స్‌బస్ సీఈవో ఆండ్రీ స్వామ్లిన్ అన్నారు.

# రూ.32 లక్షల సైకిల్ - ఎందుకింత రేటు?



ఒక సాధారణ సైకిల్ ధర ఎంత ఉంటుంది? మహా అయితే ఓ 20,000 రూపాయలు ఉండొచ్చు. కానీ ఇక్కడ కనిపించే సైకిల్ ధర మాత్రం ఏకంగా రూ. 32 లక్షలు. సైకిల్ ఏంటి? రూ. 32 లక్షలు ఏంటి? అని చాలామంది ఒక్కసారిగా షాకవొచ్చు! అయితే మరిన్ని వివరాల కోసం ఇక్కడ చూసెయ్యండి. ప్రపంచ మార్కెట్లో అత్యంత ఖరీదైన కార్లను తయారు చేసే 'బుగాటీ' కంపెనీ 'పీజీ ఎక్స్' తయారు చేసింది. ఇది చూడటానికి సాధారణ సైకిల్ మాదిరిగా అనిపించినప్పటికీ ఇది చాలా ప్రత్యేకమైంది. ఎందుకంటే ఇది బుగాటీ చిరోన్ కారు నుంచి ప్రేరణ పొంది ఖరీదైన మెటీరియల్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నిక్‌లను ఉపయోగించి తయారైంది. 2017 జెనీవా ఇంటర్నేషనల్ మోటార్ షోలో కనిపించిన ఈ పీజీ ఎక్స్ బుగాటీ కేవలం 667 యూనిట్లకు మాత్రమే పరిమితం. దీని ధర రూ. 39000 డాలర్లు (భారతీయ కరెన్సీ ప్రకారం రూ. 32 లక్షల కంటే ఎక్కువ). ఈ సైకిల్ తయారీలో అగ్రశ్రేణి స్పోర్ట్స్ ఆటోమొబైల్స్, నాసా, ఏరోనాటిక్ దిగ్గజాలలో ఉపయోగించే హై-ఎండ్ మెటీరియల్స్ ఉపయోగించారు. ఈ సైకిల్‌ను 95 శాతం అధిక శక్తి కలిగిన కార్బన్ ఫైబర్‌తో తయారు చేశారు, కాబట్టి ఇది ఐదు కిలోల కంటే తక్కువ బరువును కలిగి ఉంది. ప్రపంచంలో అత్యంత ఖరీదైన, తక్కువ బరువున్న సైకిల్ బహుశా ఇదే అయి ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఒక సీటు కలిగిన ఈ సైకిల్ సింగిల్ వీల్ బ్రేక్ మాత్రమే కలిగి ఉంటుంది. పీజీ బుగాటీ సైకిల్ కార్బన్ ఫ్రేమ్‌ను ఫార్ములా వన్ కార్లను తయారు చేసే అదే కార్మికులు తయారు చేశారు. ఈ కారణంగానే దీని ధర చాలా ఎక్కువ.

# ప్రముఖ బ్యాంకును అమ్మనున్న కేంద్రం..!


కేంద్రం కొన్ని ప్రభుత్వసంస్థల నుంచి చాలా కాలంగా పెట్టుబడులను ఉపసంహరిస్తోంది. వ్యూహాత్మక విక్రయాల్లో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటోందని పలుమార్లు చెప్పింది. తాజాగా ప్రముఖ బ్యాంకులోని ప్రభుత్వ వాటాను విక్రయించేందుకు సన్నద్ధం జరుగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరం 2024-25లో ఐడీబీఐ బ్యాంక్‌లోని తమ వాటాను ఉపసంహరించుకుంటా మని పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ (దీపం) కార్యదర్శి తుహిన్ కాంత పాండే అన్నారు. పీటీఐ టీవీకి తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో పాండే మాట్లాడారు. ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటీకరణ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ఈ క్రమంలోనే రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఐడీబీఐ వ్యూహాత్మక విక్రయం పూర్తవుతుందన్న ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నుంచి భద్రతాపరమైన అనుమతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచి వ్యవస్థీకృత ఆమోదం లభిస్తే.. బ్యాంక్‌ను కొనేందుకు ఆసక్తి ఉన్నవారిని బిడ్ల ద్వారా ఆహ్వానిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఐడీబీఐ బ్యాంక్‌లో పరోక్షంగా, ప్రత్యక్షంగా కేంద్ర ప్రభుత్వానికి సుమారు 95 శాతం వాటా ఉంది. కేంద్ర ప్రభుత్వానికి 45 శాతం వాటా ఉండగా, ప్రభుత్వ రంగ బీమా సంస్థ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)కు 49.24 శాతం వాటా ఉంది. ఈ రెండు వాటాల్లో కలిపి మొత్తంగా దాదాపు 61 శాతం అమ్మేయాలని కేంద్రం యోచిస్తోంది. ఇక 2022 అక్టోబర్‌లోనే బిడ్లను ఆహ్వానించగా, 2023 జనవరిలో కొంటామని కొందరు ఆసక్తికనబరిచినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా, వచ్చే నెలాఖర్లోగా ఖజానాకు రూ.17,500 కోట్ల నిధులు అవసరం కానున్నాయి. సవరించిన అంచనాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (సీపీఎస్ఈ)ల్లో పెట్టుబడుల ఉపసంహరణ, ఆస్తుల నగదీకరణతో రూ.30,000 కోట్లను ఖజానాకు తరలించాల్సి ఉంది. ఇదిలా ఉండగా, ఐడీబీఐ బ్యాంకులో వాటా కొనుగోలు




చేయాలనుకునే బిడ్డర్లకు కనీసం రూ.22,500 కోట్ల కనీస నికర సంపద, గత ఐదేళ్లలో కనీసం మూడేళ్లలో నికర లాభాలు ఉండాలనే నియమాలు ఉన్నాయి. ఒకవేళ బిడ్డర్లు కన్సార్టియంగా ఏర్పడితే.. గరిష్ఠంగా నలుగురు మాత్రమే ఉండాలని 'దీపం' షరతు విధించింది. డీల్ కుదిరితే బిడ్డర్లు కనీసం 40 శాతం వాటాలను ఐదేళ్ల వరకు తమ వద్దే అట్టిపెట్టుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

# ఎలక్ట్రిక్.. ఇక ఫుల్‌-చార్జ్!

## తయారీ, చార్జింగ్ ఇన్‌ఫ్రాపై కసరత్తు



న్యూఢిల్లీ: చార్జింగ్, తయారీ మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ఎలక్ట్రిక్ వాహనాల వ్యవస్థను బలోపేతం చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థలో ఎలక్ట్రిక్ బస్సుల వినియోగాన్ని మరింతగా ప్రోత్సహించనున్నట్లు వివరించారు. రవాణా కోసం ఉపయోగించే సీఎన్‌జీలోనూ, పైపుల ద్వారా సరఫరా చేసే సహజ వాయువులోను కంప్రెస్డ్ బయోగ్యాస్‌ను కలపడం తప్పనిసరని ఆమె పేర్కొన్నారు. మరోవైపు మధ్యంతర బడ్జెట్‌లో చర్యలను స్వాగతించిన క్వాంటమ్ ఎనర్జీ ఎండీ సి. చక్రవర్తి .. కొన్ని ఆకాంక్షలు మాత్రం నెరవేరలేదని పేర్కొన్నారు. 2024 మార్చితో ముగిసిపోనున్న ఫేమ్ 2 సబ్సిడీ ప్రోగ్రామ్‌ను పొడిగిస్తారని ఆశలు నెలకొన్నప్పటికీ ఆ దిశగా ప్రతిపాదనలు లేవని ఆయన తెలిపారు. గడువు పొడిగించి ఉంటే ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమకు గట్టి మద్దతు లభించి ఉండేదన్నారు. అలాగే లిథియం అయాన్ బ్యాటరీ ప్యాక్‌లు, సెల్స్‌పై జీఎస్‌టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించి ఉంటే ఈవీల ధరలు మరింత అందుబాటు స్థాయిలోకి వచ్చేందుకు ఆస్కారం లభించేదని చక్రవర్తి తెలిపారు. సోలార్ రూఫ్‌టాప్ స్కీములు.. స్వచ్ఛ విద్యుత్ లక్ష్యాల సాధనకు తోడ్పడగలవని సీఫండ్ సహ వ్యవస్థాపకుడు మయూరేష్ రౌత్ తెలిపారు. మరోవైపు, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన ఫేమ్ స్కీముకు కేటాయింపులను బడ్జెట్‌లో కేంద్రం రూ. 2,671 కోట్లుగా ప్రతిపాదించారు. 2023%--%24 ఆర్థిక సంవత్సరానికి గాను సవరించిన అంచనాల (రూ. 4,807 కోట్లు) కన్నా ఇది 44 శాతం తక్కువ. ప్రస్తుతమున్న ఫేమ్ 2 ప్లాన్‌ను మరోసారి పొడిగిస్తారా లేదా అనే దానిపై స్పష్టత లేని పరిస్థితుల్లో ఇది ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఆటోమొబైల్‌కు పీఎల్ఐ బూస్ట్ ..**

వాహన పరిశ్రమకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (పీఎల్ఐ) స్కీము కింద బడ్జెట్‌లో కేటాయింపులను కేంద్రం ఏకంగా 7 రెట్లు పెంచి రూ. 3,500 కోట్లుగా ప్రతిపాదించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సవరించిన అంచనా ప్రకారం ఇది రూ. 484 కోట్లు. కాగా, అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్, బ్యాటరీ స్టోరేజీకి కేటాయింపులను రూ. 12 కోట్ల నుంచి రూ. 250 కోట్లకు పెంచారు.

**ఈవీల షేర్లు అప్ ..**


బడ్జెట్‌లో సానుకూల ప్రతిపాదనల నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాల సంస్థల షేర్లు పెరిగాయి. బీఎస్ఈలో జేబీఎం ఆటో 2.48 శాతం పెరిగి రూ. 1,963 వద్ద, గ్రీవ్స్ కాటన్ సుమారు 1 శాతం పెరిగి రూ. 165 వద్ద ముగిశాయి. ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ మాత్రం లాభాల స్వీకరణతో 0.69 శాతం క్షీణించి రూ. 1,729 వద్ద ముగిసింది. అయితే, ఒక దశలో 6 శాతం ఎగిసి 52 వారాల గరిష్టమైన రూ. 1,849 స్థాయిని తాకింది.

## పేటీఎంకు 30 శాతం వాటా

దేశంలో ప్రస్తుతం 8 కోట్లకుపైగా ఫాస్టాగ్ వినియోగదారులున్నారు. వీరిలో దాదాపు 30 శాతం పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కస్టమర్లేనని ఎన్‌హెచ్ఏఐ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. కాగా, ఈ ఏడాది జనవరి 31న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ).. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఖాతాల్లో, వ్యాలెట్లలో, ఫాస్టాగ్‌లలో డిపాజిట్లు లేదా టాప్-అప్‌లను అంగీకరించరాదని స్పష్టం చేసింది. అయితే ఇంతకన్నా ముందే జనవరి 19న కొత్తగా ఫాస్టాగ్‌లను జారీ చేయకుండా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఐహెచ్ఎంసీఎల్ నిషేధం విధించడం గమనార్హం. ఇదిలావుంటే ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం కొత్త ఫాస్టాగ్ కోసం కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాల్సిందిగా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ యూజర్లకు ఐహెచ్ఎంసీఎల్ స్పష్టం చేసింది. ఫాస్టాగ్ అనేది భారత్‌లో ఓ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్. దీన్ని ఎన్‌హెచ్ఏఐ నిర్వహిస్తున్నది. జాతీయ రహదారులపై ప్రయాణిస్తున్నప్పుడు టోల్ ప్లాజాల వద్ద వాహనదారుల నుంచి నేరుగా టోల్ చార్జీలను రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ద్వారా ఈ సిస్టమ్‌లో వసూలు చేస్తారు. వాహనాలు ఆగాల్సిన పని ఉండదు. దీనివల్ల ట్రాఫిక్ జామ్ సమస్యలు తప్పుతాయి. పేటీఎంకు 30 శాతం వాటా

దేశంలో ప్రస్తుతం 8 కోట్లకుపైగా ఫాస్టాగ్ వినియోగదారులున్నారు. వీరిలో దాదాపు 30 శాతం పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కస్టమర్లేనని ఎన్‌హెచ్ఏఐ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. కాగా, ఈ ఏడాది జనవరి 31న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ).. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఖాతాల్లో, వ్యాలెట్లలో, ఫాస్టాగ్‌లలో డిపాజిట్లు లేదా టాప్-అప్‌లను అంగీకరించరాదని స్పష్టం చేసింది. అయితే ఇంతకన్నా ముందే జనవరి 19న కొత్తగా ఫాస్టాగ్‌లను జారీ చేయకుండా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఐహెచ్ఎంసీఎల్ నిషేధం విధించడం గమనార్హం. ఇదిలావుంటే ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం కొత్త ఫాస్టాగ్ కోసం కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాల్సిందిగా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ యూజర్లకు ఐహెచ్ఎంసీఎల్ స్పష్టం చేసింది.

## ఐటీ రంగంలోకి బాబా రామ్‌దేవ్!



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: యోగా గురువు బాబా రామ్‌దేవ్..తాజాగా ఐటీ రంగంలోకి అడుగుపెట్టేం దుకు సిద్ధమయ్యాడని తెలుస్తున్నది. అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న టెక్నాలజీ సేవల సంస్థ రోల్టా ఇండియాను కొనుగోలు చేయడానికి పతంజలి ఆయుర్వేద ఆసక్తి చూపుతున్నట్లు ఎకనమిక్స్ టైం ప్రత్యేక కథనాన్ని ప్రచూరించింది. పుణెకు చెందిన ఆష్దాన్ ప్రాపర్టీస్ అత్యధిక బిడ్డింగ్ ప్రకటించిన తర్వాత పతంజలి ఆయుర్వేద సంస్థ రూ.830 కోట్ల నగదు ఆఫర్ చేసింది. ఈ బిడ్డింగ్‌నకు సంబంధించి ఆఫర్‌ను చేర్చాలని పతంజలి ఆయుర్వేద..నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్(ఎన్‌సీఎల్‌టీ)ని ఆశ్రయించింది కూడా. ఈ బిడ్డింగ్ ప్రాసెస్‌పై ప్యానెల్ బోర్డు నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. కమల్ సింగ్ ఆధ్వర్యంలో నడుస్తున్న రోల్టా సాఫ్ట్‌వేర్ సర్వీసులను అందిస్తున్నది. గతేడాది జనవరిలోనే సంస్థ దివాలా ప్రకటించిన విషయం తెలిసిందే. యూనియన్ బ్యాంక్‌కు రూ.7,100 కోట్లు, సిటీగ్రూపు ఆధ్వర్యంలో నడుస్తున్న విదేశీ బాండ్ హోల్డర్లకు రూ.6,699 కోట్లు బకాయిపడింది. 2016లోనే విదేశీ కరెన్సీ రూపంలో తీసుకున్న రుణాల చెల్లింపుల్లో విఫలమైంది. సంస్థ మూడు సార్లు దివాలా పిటిషన్ దాఖలు చేసింది.

## అశోక్ లేలాండ్.. దేశీయ తొలి ఎలక్ట్రిక్ ట్రక్కు



అశోక్ లేలాండ్..దేశీయ మార్కెట్లోకి తమ తొలి ఎలక్ట్రిక్ ట్రక్కును విడుదల చేసింది. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2024లో ఈ వాహనాన్ని మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొచ్చారు కంపెనీ ఎండీ, సీఈవో శేను అగర్వాల్.




## వీఈ నుంచి చిన్న కమర్షియల్ వాహనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: వీఈ కమర్షియల్ వాహన సంస్థ తాజాగా చిన్న స్థాయి కమర్షియల్ వాహన సెగ్మెంట్‌లోకి అడుగుపెట్టింది. తన తొలి వాహనాన్ని ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2024లో ప్రదర్శించింది. 2 టన్నుల నుంచి 3.5 టన్నుల సామర్థ్యంతో కూడిన ఈ వాహనాలను త్వరలో మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకురాబోతున్నది. వచ్చే ఏడాది తొలి త్రైమాసికం లో విడుదల చేసేందుకు అవకాశాలున్నాయి.

## జెఫ్ బెజోస్ కీలక నిర్ణయం.. అమ్మకానికి అమెజాన్ షేర్లు!



అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రానున్న 12 నెలల కాలంలో ఏకంగా 50 మిలియన్ల అమెజాన్. కామ్ షేర్లను అమ్మేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. తద్వారా బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుల జాబితాలో 3వ స్థానంలో ఉన్న ఆయన ప్రథమ స్థానాన్ని దక్కించుకునే అవకాశం ఉందని ఆర్థిక నిపుణుల అంచనా. మహమ్మారి ప్రారంభంతో అమెజాన్‌లో అమ్మకాలు జోరందుకున్నాయి. ఆ సంస్థ షేర్లు సైతం భారీగా లాభపడ్డాయి. దీంతో దాదాపు 8 శాతం లాభపడి షేర్ ధర 172 డాలర్లకి చేరింది. ఈ క్రమంలో జెఫ్‌బెజోస్ అమెజాన్ షేర్లు అమ్మాలని నిర్ణయించుకున్నట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. బెజోస్ నిర్ణయం అనంతరం బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం బెజోస్ సంపద శుక్రవారం 12.1 బిలియన్ డాలర్లు లాభపడింది. బిలియనీర్ల జాబితాలో తొలి స్థానంలో ఉన్న ఎలాన్ మస్క్ అధిగమించాలంటే బెజోస్‌కు 8.1 బిలియన్ డాలర్లకు కావాల్సి ఉంది. కాగా, బెజోస్ 2021 నుండి బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ నెంబర్ వన్ స్థానం కోసం పోటీపడుతూ వస్తున్నారు. కానీ అదెప్పుడ సాధ్యపడలేదు.



## యాదాద్రి అభివృద్ధి పేరుతో
## 1500 వందల కుటుంబాలు ఉపాధి కోల్పోయినారు
## గంధ మల్ల ప్రాజెక్ట్ పూర్తి అయితే సుమారు
## పది మండలాలు సస్యశ్యామలం అవుతాయి
## యాదాద్రి అభివృద్ధి పేరుతో 50% నిధులు స్వలాభం కోసమే వాడారు జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేయించాలి
### అసెంబ్లీలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి ఆలేరు నియోజకవర్గ సాగు, తాగునీటికి నోచుకోలేదని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో ఆయన ఆలేరు నియోజకవర్గం సమస్యల గురించి చర్చించారు. గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గంధ మల్ల ప్రాజెక్టును ప్రపోజ్ చేశారని చెప్పారు. బస్వాపురం ప్రాజెక్టును 0.8 టీఎంసీలకు చేస్తే సుమారు 1.88 లక్షల ఆయకట్టు సాగులోకి వచ్చేదని చెప్పారు. గత ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏండ్లుగా ఈ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్వాపురం ప్రాజెక్టును 2017లో 9.8 టీఎంసీలకు పెంచుతున్నట్లు ప్రకటించి ఒక రూపాయి కూడా నిధులను విడుదల చేయలేదన్నారు. సూర్యాపేట జిల్లాకు నీళ్ల తీసుకోపోవడం కోసం స్వలాభం కోసం పెంచారని ఆరోపించారు. దీని వలన ఈ ప్రాంతానికి నీరు రాకపోగా బస్వాపురం, రుస్తాపురంతో పాటు మరి కొన్ని గ్రామాలు పూర్తిగా ముంపుకు గురి అవుతున్నాయన్నారు. గంధ మల్ల ప్రాజెక్టు పూర్తి అయితే సుమారు 10 మండలాలు సస్యశ్యామలం అవుతాయని, దీనిపై దృష్టి సారించి ఈ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలన్నారు. యాదాద్రి అభివృద్ధి పేరుతో దాదాపు 1500 కుటుంబాలు నిర్వీర్యం అయ్యాయని వారు అన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ అభివృద్ధి పేరుతో 1400 కోట్లు ఖర్చు చేసి 50% నిధులు స్వలాభం కోసమే వాడుకున్నారని దీనిపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించి జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేయించాలని కోరారు యాదాద్రి అభివృద్ధి పేరుతో ఉపాధి కోల్పోయిన బాధితులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని.ఆయన సీఎంను కోరారు మోటకొండూరు మండలం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు అక్కడ సొంత ప్రభుత్వ భవనాలు ఎక్కడ ఏర్పాటు చేయలేదని.చెప్పారు ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లంతా గుంతలతో దారుణంగా తయారయ్యారని.ఈ రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




## బీఆర్ఎస్‌కు ఝలక్.. కాంగ్రెస్‌లోకి మునుగోడు నియోజకవర్గంలోని కీలక నేతలు
### స్థానిక ప్రజాప్రతినిధులుగా అవకాశం ఇస్తే.. కాంగ్రెస్ లోకి దూకుడే
### ఎల్ బి నగర్ కేంద్రంగా నాయకుల రహస్య మంతనాలు

యాదాద్రి వార్తా మిర్రర్ ప్రతినిధిఅసెంబ్లీ ఎన్నికల తర్వాత మునుగోడు నియోజకవర్గ రాజకీయ పరిణామాలు చాలా వేగంగా మారిపోతున్నాయి, ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ,కాంగ్రెస్ పార్టీ గెలవడం. అధికారంలోకి రావడంతో ,పొలిటికల్ సర్కిల్లో, వేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఎన్నికల కు ముందే బిఆర్ఎస్ లో కీలక నేతలు. ప్రజా ప్రతినిధులు. చాలామంది కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. నేడు మొన్నటివరకు బిఆర్ఎస్ లో కీలక నేతలుగా, ప్రజా ప్రతినిధులుగా, చలామణి అయిన వారు ఇప్పుడు కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు సిద్ధమయ్యారు. ఎల్ బి నగర్ కేంద్రంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులని కలుపుకొని మంత్రులతో, చర్చలుజరుపుతున్నార జరుపుతున్నారు బిఆర్ఎస్ కీలక నేతలు. స్థానిక ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా అవకాశం ఇవ్వాలని, పార్టీలో ప్రముఖ స్థానం కల్పించాలని ,కోరుతున్నట్లు తెలుస్తుంది హామీ ఇస్తే కాంగ్రెస్ లో చేరుతామని వేచి చూస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు కనక హామీలు ఇస్తే ,మునుగోడు నియోజకవర్గంలో, బిఆర్ఎస్ కీలక నేతలు కాంగ్రెస్ లో చేరడం తథ్యం.! మునుగోడు రాజకీయ పరిణామాలు ఎలా ఉంటాయో వేచి చూడాలి.



## ఎంపీడీవో ఎస్సైకి ఘన సన్మానం
## జిల్లా స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో సన్మానం

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 16యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో జిల్లా స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో,నూతనంగా పదవి బాధ్యతలుస్వీకరించినటువంటి ఎంపీడీవో జితేందర్ రెడ్డిని స్థానిక మండల ఎస్సై మహేందర్ లాల్ ని అలాగే పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచారినీ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి బాలాచారి,ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్ కుమార్,రాష్ట్ర నాయకులు రఘు,జిల్లా ఉపాధ్యక్షులు కన్నె కంటి వెంకటేశ్వరచారి, జిల్లా ఉపాధ్యక్షులు సంపూర్ణ చారి వెంకటాచారి సొల్లేటిపాండురంగ చారి జిల్లా గౌరవ సలహాదారులు వెంకటనారాయణ చారి వెల్దుర్తి రఘునాచారి ఆకవరం రాజేష్ చారి ముసలోజు సిద్దిరాజ జిల్లా నాయకులు కనకంటి శ్రీనివాస్ చారి మండల అధ్యక్షులు విఠలాచారి ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రీనివాస్ చారి కన్నకంటి పరిపూర్ణ చారి బోడుప్పల్ స్వర్ణకార సంఘం సభ్యులు కొండపర్తినరసింహచారి సురోజు జీడియచారి,తదితరులు పాల్గొన్నారు.



## అవిశ్వాసంపైన విశ్వాసమే నెగ్గింది

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 16

మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి పై అవిశ్వాసతీర్మానం విషయంలో ప్రిసైడింగ్ అధికారి ఆర్డిఓ అనంతరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ ఆధ్వర్యంలో ఓటింగ్ నిర్వహించడానికి సమావేశం నిర్వహించడం జరిగింది. ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు ప్రత్యేక సమావేశం నిర్వహించగా అవిశ్వాస సమావేశం పెట్టినా ఏ ఒక్క కౌన్సిలర్ హాజరు కాలేదు. అయినా వేచి చూసిన ఆర్డీవో రెండోసారి మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు సమావేశం కొనసాగించారు అయినప్పటికీ 24 మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో తో కలిపి 25 మంది మెంబర్లు హాజరు కావలసి ఉండగా ఏ ఒక్కరూ కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకపోవడంతోమున్సిపల్ చైర్‌పర్సన్ పై పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. సరిపడా కోరం లేక పోవడమే ఇందుకు కారణం.సంఖ్యా బలం లేకనే అవిశ్వాసం నెగ్గలేదు. మధ్యాహ్నం 12 :30 దాటినా టిఆర్ఎస్ 13, బిజెపి 2 కౌన్సిలర్లు సమావేశానికి రాకుండా గైర్హాజరయ్యారు. కనుక అవిశ్వాసం వీగిపోయిందని, సమావేశం రద్దు చేసిన్నట్టు ఆర్డీవో అనంతరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ ప్రకటించారు. సంవత్సరం వరకు చైర్ పర్సన్ పై ఎటువంటి అవిశ్వాసాలు ఉండబోవని ఆర్డిఓ తేల్చి చెప్పారు.



## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసిన చెల్లం

వార్త మిర్రర్ యాచారం, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 16యాచారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో సులభమైన పద్ధతిలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా రాష్ట్రస్థాయి నిపుణులచే తయారు చేయబడిన ఈ స్టడీ మెటీరియల్స్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థులు కష్టపడి మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన అన్నారు. ఈ సంవత్సరం నల్లగొండ, రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, మహబూబ్ నగర్ వంటి జిల్లాలలో సుమారు 3000 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించడం జరుగుతుందని, ఈ మెటీరియల్ రూపొందించడానికి స్టేట్ రిసోర్స్ పర్సన్స్ తన దాతల సహకారంతో విద్యార్థులకు మా వంతుగా చేయూతనివ్వాలనే ప్రయత్నంలో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాలలో ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తే ఫౌండేషన్ ద్వారా మరింత ప్రోత్సాహం అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ శారద పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ్మా, ఉపాధ్యాయులు శ్రీనివాస్ , జలంధర్, కొట్టం శ్రీనివాస్ ,యాచారం కళాశాల పూర్వ విద్యార్థి పి ఆర్ ఆర్ ఫౌండేషన్ కోశాధికారి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## గురునానక్ విద్యాసంస్థలలో "వృక్షో రక్షతి రక్షితః" కార్యక్రమం

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 16రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని గురు నానక్ విద్యాసంస్థలో శుక్రవారం ప్రపంచంలోనే అతి పెద్ద మల్టీ నేషనల్ కంపెనీ అయినటువంటి వర్చ్యూసా సహకారంతో విద్యాసంస్థల యాజమాన్యం వారి సౌజన్యంతో కంపెనీ ప్రతినిధులు విద్యాసంస్థల యాజమాన్యం, విద్యార్థులు, సిబ్బంది "వృక్షో రక్షతి రక్షితః" కార్యక్రమంలో పాల్గొని దాదాపుగా 2500 మొక్కలను నాటడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వర్చ్యూసా కంపెనీ ప్రతినిధులు శ్రీ అవిజిత్ ఛటర్జీ, శ్రీమతి పూజ ప్రకాష్ లాల్, యునైటెడ్ వే అఫ్ హైదరాబాద్ నుండి శ్రీ వసీం అక్తర్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హెచ్ ఎస్ సాయి పాల్గొనగా విద్యాసంస్థల వైస్ చైర్మన్ గగన్దీప్ సింగ్ కోహ్లీ తమ సందేశంలో భవిష్యత్తు తరాలకు భూగోళాన్ని పరిరక్షించడం పర్యావరణ పరంగా సుస్థిర అభివృద్ధిని సాధిస్తూ, వాతావరణ సమతుల్యం ఉండాలంటే 33% పచ్చదనం తప్పనిసరిగా ఉండాలని పెరుగుతున్న జనాభాతో అవసరాలు పెరిగి అడవులు కనుమరుగవుతున్నాయని దానివల్ల వాతావరణంలో మార్పులు వచ్చి ఉష్ణోగ్రతలు పెరిగి వర్షపాతం తగ్గి నీటి నిలువలు తగట్టంతో ఓజోన్ పొర క్షీణించి మనవాళితో పాటుగా జంతు,పక్షుల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని వివరిస్తూ అలాంటి తీవ్ర పరిణామాల నుండి మానవాళి బయట పడాలంటే ప్రకృతిని రక్షించుకోవడం ఒక్కటే మార్గమని అందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని పరిరక్షిండం ద్వారా ఈ దుష్ప్రభావాన్ని తగ్గించవచ్చని చెపుతూ హరిత హారం ద్వారా మొక్కలను నాటడం, పెంచడం చేస్తున్నామని అందుకు ప్రముఖ కార్పొరేట్ సంస్థలు కూడా తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు వారికి యాజమాన్యం తరపున ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది. ఈకార్యక్రమంలో వినయచోప్రా డైరెక్టర్ కార్పొరేట్ రిలేషన్స్, శ్రీ కె వెంకటరావు డైరెక్టర్, శ్రీ ఎస్ శ్రీనాథరెడ్డి ప్రిన్సిపాల్, శ్రీ పి పార్ధసారదే జాయింట్ డైరెక్టర్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## జిల్లా ట్రస్మా అధ్యక్షుడికి సన్మానం

వార్తా మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: 16 ఫిబ్రవరి:జగిత్యాల జిల్లా నూతన ట్రస్మా అధ్యక్షులుగా శ్రీధర్ రావు ఎన్నికయిన సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ నెల 24 శనివారం 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధిచిన మోటివేషన్ కెరియర్ గైడెన్స్ 1 గంట క్లాస్ జగిత్యాల పట్టణంలో ఓ ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్నామని ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ తెలిపారు.ప్రతిభ పోటీలు పాఠశాల లెవల్ లో పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏ ఐ ఎస్ ఎఫ్ జగిత్యాల అధ్యక్షులు శివ సాయి రెడ్డి పట్టణ కార్యదర్శి సంజయ్ జిల్లా సహాయ కార్యదర్శి సభ్యులు నాగరాజ్ గర్ల్స్ కన్వీనర్ కో కన్వీనర్లు నాగరాణి సౌమ్య విద్యార్థులు పాల్గొన్నారు



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న
### హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్
### కోహెడ ఎస్సై తిరుపతి

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16సిద్దిపేట జిల్లా కోహెడ మండల పరిధిలోని మోయతుమ్మెద వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు శుక్రవారం రోజున ఉదయం సిబ్బందితో యుక్తంగా ఆకస్మికంగా దాడులు నిర్వహించడం జరిగింది.ఇట్టి దాడుల్లో తంగళ్లపల్లి గ్రామానికి చెందిన చొప్పరి సంపత్ ,చొప్పరి లింగం,చొప్పరి శ్రీకాంత్ మరియు బిగుళ్ల నరేష్ అనువారు తంగళ్లపల్లి గ్రామ మోయతుమ్మెద వాగు నుండి 4 ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ పట్టుబడటం జరిగింది.వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి ,అట్టి నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగింది.సిద్ధిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఉంచామని,ఎవరైతే అక్రమ రవాణాకు పాల్పడుతున్నారో వారిపై కేసులు నమోదు చేసి ,అట్టి వాహనాలను సీజ్ చేసి చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కార్మిక,కర్షకుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి
### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 16దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే మానుకోవాలని వారి డిమాండ్ల సాధన కోసం దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న వారి పోరాటాన్ని అనుచాలని చూసే ప్రభుత్వ విధానం మానుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున కార్మిక,రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన దేశవ్యాప్త గ్రామీణ బంధు సమ్మె కు సిపిఎం,సిపిఐ పార్టీలు సంపూర్ణమైన మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమ్మె లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వమే కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులుగా విభజించి కార్మికులకు యూనియన్ పెట్టుకోకుండా హక్కులు అవకాశాలు లేకుండా కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తుందని అన్నారు వెంటనే కార్మిక చట్టాలు ఉల్లంఘనను మానుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా దేశంలో ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని ఆహార పంటలకు కనీస మద్దతు ధరను వెంటనే నిర్ణయించాలని డిమాండ్ చేశారు ఒకవైపు ఎమ్మెస్ స్వామినాథన్ కు భారతరత్న అవార్డు ఇస్తూనే ఆయన చేసిన సిఫారసులను అమలు చేయకుండా మరోరకంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు 2021లో ఢిల్లీ కేంద్రంగా నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించి అమరులైన 700 మంది రైతాంగ కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని ఆ పోరాటం సందర్భంగా రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని 2021 లో విడుదల చేసిన 5 జీవోలను వెంటనే గెజిట్ చేసి అమలుపరచాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో 25 లక్షల మంది గా ఉన్న భవన నిర్మాణ కార్మికులకు వెంటనే గుర్తింపు కార్డులు ఇచ్చి వారికి అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర నాయకులు పైళ్ల గణపతి రెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం లు అధ్యక్షతవహించగా,సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య మద్దతు తెలిపి మాట్లాడగా,ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సుక్కరామచంద్రం,ఏఐటీయూసీ జిల్లా నాయకులు,బొడిగే సుదర్శన్,సిపిఎం,సిపిఐ జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు,ఎల్లంకి మహేష్,సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కూర శ్రీనివాస్,చీర్క శ్రీశైలం రెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి సింగారపు వెంకటేశం,మాజీ మండల కార్యదర్శి మొగిలిపాక ఎల్ల స్వామి,టౌన్ అధ్యక్షుడు మల్గ కుమార్,కార్యదర్శి పోలేపాక శంకర్,మండల నాయకులు అరూరు నరసింహ,మాసంపల్లి శ్రీనివాస్,చేగురి నాగేష్,బోయ యాదయ్య,చలి చీమల కృష్ణ,సిపిఎం,సిపిఐ నాయకులు పలుసం స్వామి సుద్దాల సాయికుమార్,కొమ్ము స్వామి పలుసం లింగం,ఎర్ర నరసింహ,రెపక ముత్యాలు,బంధారపు దనుంజయ్య, పాల్గొన్నారు.




## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సు

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 16:

పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సిద్ధమవుతున్నప్పుడు ఒత్తిడి గురి కాకుండా డాక్టర్. శ్రీనివాస్ డిఎం మరియు హెచ్ ఓ జగిత్యాల , డాక్టర్. ప్రవీణ్ చంద్ర మెడికల్ ఆఫీసర్ మేడిపల్లి విద్యార్థులు మంచి ప్రణాళిక తయారు చేసుకోవాలని, పోషకాహారం తీసుకోవాలని, చదువుతున్నపుడు విరామం ఇస్తూ చదవాలని,ఎక్కువ సార్లు రివిసన్ చేయాలని, అయినప్పటికీ ఒత్తిడి గురైతే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సలహాలు తీసుకోవాలని, మాకు కూడా ఫోన్ చేస్తే మేము కూడా వచ్చి సహకారం అందిస్తామని చెపుతూ.... జీవితం చాలా విలువైనది ఇలాంటి పరీక్షలు మనం జీవితంలో ఎన్నో ఎదుర్కోవాల్సి ఉంటుందని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులందరికీ బ్లడ్ గ్రూపింగ్ టెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలొ ప్రధానోపాధ్యాయులు హనుమాన్ సాగర్ , ఉపాధ్యాయులు, దేవానంద్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మేడిపల్లి ,భారత లక్ష్మి పీహెచ్ ,పద్మాలత సూపర్వ యిజర్,విజయ ఎల్ టి ,యేసుమని ఏఎన్ఎం ,తిరుపతి రెడ్డి హెచ్ ఎ , మండలం లోని వివిధ గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## వారలిమహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## పట్టుదలతో లక్ష్యాన్నిఅందుకోవాలి

## టీ-లైఫ్ సంస్థ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ యాష్మీన్ భాషా





వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: 16. ఫిబ్రవరి :మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండి ముందుకు సాగాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాష్మీన్ భాషా సూచించారు. ప్రతి మహిళా వారికి నచ్చిన రంగంలో నైపుణ్యం పొందినప్పుడే ఆర్థికంగా ఎదుగవచ్చని కలెక్టర్ అన్నారుమహిళలకు వివిధ రంగాల్లో శిక్షణ ఇప్పించేందుకు గాను జగిత్యాలలో టీ–లైఫ్ సంస్థ రాష్ట్ర ఆర్గనైజర్ తాటిపర్తి దీపికా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన సంస్థ కార్యాలయాన్ని జిల్లా జడ్జి నిలిమా, జగిత్యాలడిఎస్పీ రఘుచందర్ లతో కలిసి కలెక్టర్ ప్రారబించారుఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ సెల్ ఫోన్లలో మనంప్రపంచాన్ని మనచేతుల్లోనే ఉన్న దాన్ని మంచికి ఉపయోగించడం లేదన్నారుసాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికి మన నడవదికలో మార్పు రాకపోవడం భాధకారమన్నారునాణ్యమైన వస్తువులకు మార్కెట్లో ధర ఎప్పుడు ఉంటుందని వాటిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి మహిళలో స్కిల్స్ ఉంటాయని వాటిని డెవలప్‌చేసుకోవాలని సూచించారుసోషల్ మీడియాలో డబ్బులు రెట్టింపు అని వచ్చే వదంతులను నమ్మవద్దని, ఎవరికి వారే తమకున్న పరిజ్ఞానంతోస్కిల్స్ డెవలప్ చేసుకోవాలన్నారు కలెక్టర్ సూచించారు. డబ్బులు రెట్టింపు చేస్తామని చెప్పే వారిపట్ల జాగ్రత్తగా ఉంటూఎవరిని గుడ్డిగా నమ్మవద్దని సూచించారు.కోవిడ్ వల్ల మంచి, చెడులు సమాజానికి తెలిశాయన్నారు. మెప్మా ద్వారా రుణాలు ఇస్తున్నామని వాటిని మహిళలు ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదగలన్నారు.మహిళలు వారు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే పట్టుదల ,కృషి అవసరమన్నారు. ఆకాశంలో మహిళలు సగం అన్నారు. మహిళలు ఆర్థికంగా బాగుంటే కుటుంబం, సమాజం బాగుంటుందన్నారు. బ్యాంకులు సైతం మహిళల ఉపాధికోసం ఋణాలిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి మహిళ ఇతరులకు సహాయపడే విధంగా ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం ఆర్థికంగా బాగుపడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గతంలో ఉమ్మడి కుటుంబాలుండేవని,ఇంటి పెద్ద సలహా, సూచనలతోనే ఇంటిల్లిపాది నడుచుకునేవారని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ము0దుకు వచ్చి లీడర్ షిప్ అభివృద్ధి చేసుకోవాలని కలెక్టర్ మహిళలకు సూచించారు..మహిళలను ఎంటర్ ప్రైనర్ గాతయారు చేయాలనే లక్ష్యంతో టీ లైఫ్ సంస్థ ముందుకు నడుస్తుందని సంస్థ నిర్వహకులైన దీపికా రెడ్డి, శిరీషా రెడ్డి లను కలెక్టర్అభినందించారుజిల్లా జడ్జి నిలిమా మాట్లాడుతూ సమాజంలోని చెడును మేము చూస్తే జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు అభివృద్ధిని చూస్తారని పేర్కొన్నారు. మహిళల రక్షణకోసం చట్టాలు చేసిన సమాజంలో మహిళలకు అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.చిన్న తనంలో భర్త చనిపోయిన భార్య పిల్లలను సన్మార్గంలో పెడుతూ ఉన్నత లక్ష్యాలకోస0 పాటుపడుతుందని పేర్కొన్నారుప్రతి మహిళా ఒక్క క్షణం ఆలోచిస్తే వరకట్న హత్యలుండవని అన్నారు. కుటుంబం కోసం నిరంతరం పాటుపడేది భార్య అయితే కుటుంబాన్ని సమాజంలో ఉన్నతంగా ఉంచడానికి భర్త కష్టపడుతారని నీలిమ అన్నారు. కుటుంబం బాగుపడాలంటే మహిళల బాధ్యత ముఖ్యమని చెబుతూ మహిళా లోకానికి సాయపడలనేదే టి లైఫ్ ఉద్దేశమని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే ముందుగా ఆర్థికంగా బాగుపడాలన్నారుమహిళల్లో క్రై%శీ% రేట్ తగ్గించడానికి టి లైఫ్ సంస్థ ఉపయోగపడాలని జిల్లా జడ్జి నిలిమా అఖాంక్షించారులైఫ్ రాష్ట్ర ఆర్గనైజర్ దిపికారెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదుగుతూ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని నిలబడినపుడే దేశం బాగుపడుతుందన్నారు.లైఫ్ సంస్థ ఏర్పాటు, సంస్థ లక్ష్యాల గురించి ఆమే వివరించారు డిఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూ మహిళల భద్రత పట్ల పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు భరోసా కేంద్రాలను సంప్రదించాలన్నారుకార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట్ రెడ్డి, మెప్మా అధికారి దుర్గపు శ్రీనివాస్ గౌడ్,డి ఆర్ డి ఓ,టిలైఫ్ జిల్లా ఆర్గనైజర్ పొన్నాల శిరీషా రెడ్డి, బొడ్డు వనిత, లావణ్య,సమత, లావణ్య, మానస, మహిళా కాంగ్రెసు రాష్ట్ర కార్యదర్శి, మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి,తదితరులు పాల్గొన్నారు.

## బక్కురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన యువకుడు



వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 16 :భీమరం మండల కేంద్రానికి చెందిన తిపిరి నీలిమ కు అనారోగ్యం తో జగిత్యాల గాయత్రి ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స కొరకు వెళ్ళగా రక్తం తక్కువ ఉందని అర్జెంట్ గా రక్తం అవసరం ఉందని డాక్టర్లు తెలుపగాబక్కురి ఫౌండేషన్ నరేష్ ద్వారా కనుకా రాజశేఖర్ ను సంప్రదించగా జగిత్యాల కు వెళ్లి రక్తదానం చేయడం జరిగింది.రాజశేఖర్ ను పేషంట్ బంధువులు మరియు గ్రామస్తులు హాస్పిటల్ సిబ్బంది అభినందించారు.

## పిజిటీగా సిఎం సమక్షంలో నీయమాక పత్రం అందుకున్న కొరటికల్ వాసి జోగు అంజనేయులు



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 16 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కొరటికల్ గ్రామానికి చెందిన జోగు ఆంజనేయులు తండ్రి ఐలయ్య గురుకుల ఉపాధ్యాయ వెలువడిన ఫలితాలలో తెలంగాణ స్టేట్ 41వ ర్యాంక్ సాధించాడు. ఓపెన్ కేటగిరిలో (పి జి టి) తెలుగు భాషా ప్రభుత్వ ఉద్యోగం పొందటం గురువారం రోజు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నియామక పత్రం అందుకోవడం సంతోషంగా ఉంది అన్నారు. ఈ సందర్భంగా జోగు ఆంజనేయులు మాట్లాడుతూ ఇన్ని రోజులు కష్టపడి చదివినందుకు శ్రమకు తగ్గ ఫలితం లభించిందని, రాష్ట్రము లో 41వ ర్యాంక్ రావటం, అందులో ఓపెన్ కేటగిరిలో ప్రభుత్వ ఉద్యోగం రావటం,చాలా సంతోషాన్ని కలిగించింది అని, నేను చిన్న నాటి నుంచి ఎంతో కష్టపడి చదువుకున్నాను అని, ప్రభుత్వ ఉద్యోగం కొట్టడమే లక్ష్యంగా, చాలా రోజుల నుంచి ఎదురుచూస్తున్నానని ఈ రోజు నా జీవితంలో మరిచిపోలేని రోజుగా నిలిచిపోతుందని ఇంకా కష్ట పడి చదివి గ్రూప్ వన్ క్యాడర్ ఉద్యోగం సాధించి మా ఊరు కొరటికల్ గ్రామానికి మంచి పేరు తీసుకొస్తానని ఇంతటి ప్రోత్సాహం అందించిన మా కుటుంబ సభ్యులకు రుణ పడి ఉంటాను అని అన్నాడు.

# దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా పట్నంలో గ్రామీణభారత్ బంద్

## కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ సామేల్



వార్తమిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 16 మోడీ నియంతృత్వ పోకడలు మానుకో వాలని, ఇబ్రహీంపట్నం లో ర్యాలీ నిర్వహించి, రాస్తో రోకోచేసి అంబేద్కర్ కు పూలమాలలు వేసి సభ నిర్వహించిన కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బోడసామిల్ సామేల్.ఈ సందర్భంగా మాట్లాడుతూకార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో శుక్రవారం తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె ? గ్రామీణ బంద్ కు ఆయన మద్దతు తెలపడం జరిగింది. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ పరుస్తూ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ప్రజలపై తీవ్ర భారాలను మోపుతున్నారు. నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో వైఫల్యం చెందిందని పేర్కొన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న వాగ్దానాన్ని గాలికి వదిలేశారు. రైతంగంకోరుకున్న కనీస మద్దతుధరకు చట్టబద్ధత కల్పించడంలో హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి 200 రోజులు పని కల్పించేలా ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తోందని తెలిపారు. కార్మిక చట్టాలను బలహీనం చేసే నాలుగు రకాల లేబర్ కోడ్ లను సిద్ధం చేసి కార్మికుల ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేకతను రాజకీయంగా ఎదుర్కోలేక రామాలయం ప్రారంభోత్సవాన్ని ముందుకు తెచ్చి హిందుత్వ రాజకీయాలతో ఓటు బ్యాంకు పెంచుకొని తిరిగి అధికారంలోకి రావాలని సిద్ధమవుతుందని విమర్శించారు. రైతులు కనీసం మద్దతుధర రుణమాఫీ సహా ఇతర వ్యవసాయ సంస్కరణలకు చట్టపరమైన హామీని డిమాండ్ చేస్తూ రైతులు ఢిల్లీలో ఆందోళన చేయడానికి దేశ రాజధానికి రాకుండా పోలీసులను ఉపయోగించి టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించి చెదరగొట్టే ప్రయత్నం సరైనది కాదని కేంద్ర ప్రభుత్వం నుంచి చర్చలకు ఆహ్వానించి రైతులకు కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీతోపాటు స్వామినాథన్ కమిటీ సిఫారసులను తక్షణమే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్నదాతల సమస్యలు పరిష్కరించాలని లేకపోతే దేశవ్యాప్తంగా పోరాటం ఉధృతం చేసి బిజెపి ప్రభుత్వం మెడలు వంచుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ జంగయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు ఎ, వెంకటేష్. కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎం.ఆనంద్, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు నూతన గంటి పురుషోత్తం, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చెనమోని శంకర్, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు జి. బాలమణి,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. చరణ్, డి వై ఎఫ్ ఐ జిల్లా నాయకులు జెగన్, సిఐటియు మున్సిపల్ కన్వీనర్ సిహెచ్ ఎల్లేశ, మండల కన్వీనర్ సిహెచ్ బుగ్గరాములు, రైతు సంఘం మండల కార్యదర్శి చీమల ఎస్ ఎఫ్ ఐ మండల కార్య దర్శి అధ్యక్షులు శ్రీకాంత్, వంశీ, బీసీ డబ్ల్యూ మండల నాయకులు మల్లెల దశరథ, మీరాబాయ్, వెంకటేష్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు తరంగ్, సాయ్యాఫ్ , వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి. గణేష్, జి.గణేష్, కెవిపిఎస్ మండల నాయకులు ఎర్పుల వీరేషం, మల్లెల నర్సింహ్మా, యాదగిరి,మత్స్య కార్మిక సంఘం మండల నాయకులు బిక్షపతి, బాలరాజ్, అంగన్వాడి టీచర్లు భారతమ్మ., అండాలు, మున్సిపల్ వర్కర్స్ యాచారం సురేష్, చెరుకూరి రాములు, గ్రామపంచాయతీ వర్కర్స్ ఐలమ్మ, రాములమ్మ, మధ్యాహ్న భోజన కార్మికులు ప్రేమలత, అంశమ్మ, పుష్పమ్మ, గ్రామపంచాయతీ కారోబార్లు, బిల్ కలెక్టర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామీణ భారత్ బంద్ మద్దతుగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ "ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ర్యాలీ"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 16 : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో శుక్రవారం రోజు దేశ రాజధానిలో రైతులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా కేంద్ర కార్మికుల సంఘాల పిలుపుమేరకు గ్రామీణ భారత్ బందుకు మద్దతుగా భువనగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో గాంధీ పార్క్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ కార్పోరేట్ మతతత్వ విధానాలు ప్రతిఘటితం మోడీ ప్రభుత్వ వైపల్యాలపై చార్జ్ షీట్ ప్రకటించాలని దేశ రాజధానిలో రైతులు చేస్తున్న సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు అందరూ మద్దతు తెలపడం స్వాగతిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపేంత వరకు కార్మిక సంఘాలు అందరూ కలిసికట్టుగా పనిచే యాలని కార్మికులకు రావలసిన రాహి తీలను అన్నిటిని గత తొమ్మిది సంవత్సరాల నుండి నరేంద్ర మోడీ ప్రభుత్వం కాల రాసిందని ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులం దరికీ అధికార మరియు అనాధికారికంగా పెన్షన్ సామాజిక భద్రత నిర్ధారించండం చట్టం ద్వారా అన్ని పంటలకు మద్దతు ధర ఎంఎస్పి ప్రకటించాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని మరియు గృహ విద్యుత్తు ఉచితంగా ఇవ్వాలని మెరుగైన రిస్క్ పంట బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు చేస్తున్న సమ్మెకు మేము మద్దతుగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో లింగం, నరేష్, నరేందర్,కుమార్,శ్రీధర్,ఉమేష్,మహేష్,నరసింహ,శివ,రాములు,సురేష్,వెంకటేష్,మల్లేష్,అర వింద్,స్వామి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఈథానాయిల్ పరిశ్రమను వెంటనే రద్దు చేయాలని

### సిద్దిపేట పోలీస్ కమీషనర్ సిపి అనురాధ కి వినతి పత్రాన్ని అందజేసిన గుగ్గిళ్ల, తిమ్మాయపల్లి గ్రామస్తులు



COMMISSIONER OF POLICE SIDDIPET

Date: 14-02-2024

To
The District Collector,
Siddipet District.

Sir,

Sub: Objections to setting up proposed 250 KLPD grain-based Ethanol Plant (Bio Fuel Production) and Power Cogeneration of 8MW at village Guggilla, Bejjanki Mandal, District Siddipet – Regarding.

Ref: 1. Lr.of Dist.Panchayat Officer, Siddipet, dt.21.07.2023.
2. Lr.No.GP/01/2023, dt.29.08.2023.
3. Grampanchayat Resolution dated 29.08.2023.
4. Letter to DPO., SDPT., Dist., 11.12.2023.
5. Copy of resolution terminating NOC dt.11.12.2023
6. Letter to Dist.Collector, dt.11.12.2023
7. Letter to Electricity Dept., dt.11.12.2023
8. Letter to Police Commissioner, dt.11.12.2023

We are the villagers of Guggilla, Bejjanki Mandal, Siddipet district, submit the following few lines for your kind consideration and necessary action.

2. Our village is predominantly depending on agriculture and we are eking livelihood on the agriculture for many generations. For the past generations, we are enjoying the greenery and pollution free environment.

3. It appears that the District Panchayat Officer, Siddipet, on 21.07.2023 vide proceedings No.461/2019/A1-Pts-1, issued to the Panchayath Secretary, Grampanchayat, Guggilla village of Bejjanki Mandal, while enclosing a copy to the Mandal Panchayat Officer, MPP., Bejjanki, has instructed to submit NOC for storage of Absolute Ethanol Petroleum Class-A in ground tanks in various survey numbers. As mentioned in the letter dated 21.07.2023, for passing resolution of the Gramapanchayath and for taking further necessary


వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో నిర్మించతలపెట్టిన ఇతనాయిల్ పరిశ్రమను రద్దు చేయాలని బెజ్జంకి మండల గుగ్గిళ్ల తిమ్మాయపల్లి గ్రామస్తులు మాకు ప్యాక్టరీ వళ్ళ రైతులు నష్టాలున్నా యని ,గ్రామ ప్రజలకు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటామని కంపెనీ అనుమతి రద్దు చేయాలని గ్రామస్తులు సుమారు 450 గ్రామ ప్రజల ఆధార్ కార్డులను ఇథానాయిల్ పరిశ్రమను మా గ్రామాల్లో నిర్మిచవద్దని సిద్దిపేట పోలీస్ కమిషనర్ సిపి అనురాధ కి వినతిపత్రాన్ని అందజేశారు.మా గ్రామ ప్రజలకు ఎలాంటి ఆవహహన కల్పించకుండా మరియు చుట్టుపక్కల రైతుల తెలియచేయకుండా గ్రామ సభ నిర్వహించకుండా అన్ని అనుమతులు ఉన్నాయి తప్పుడు మాటలు చెప్తూ పరిశ్రమ నిర్మాణం ప్రారంభిస్తున్నారని ఇట్టి నిర్మాణ పనులను ఆపాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు శ్రీ చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలి

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి

చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 16ప్రతి ఒక్కరు శ్రీ చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో సమైక్యనగర్ శ్రీచెన్నకేశవ స్వామి రథోత్సవం సందర్భంగా ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అయన తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నక్కనమోని ప్రేమలత పరమేష్, వార్డు నెంబర్లు నక్కనమోని శీను,అనంతుల చిన్న మల్లేష్,మాజీ సర్పంచ్ ఆలంపల్లి వెంకటయ్య,రాములు, కూన మహేందర్, జంగయ్య ,బిక్షమయ్య,జక్కుల సత్యనారాయణ,బొజ్జ శ్రీనివాస్ రెడ్డి,జంతి వెంకటరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.




## జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ అధ్యక్షతన సబ్ కి యోజన సబ్ కా వికాస్ పైన సమావేశం నిర్వహణ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 16 :

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన సబ్ కి యోజన సబ్ కా వికాస్ జిల్లా మరియు మండల స్థాయి ప్రణాళిక సమావేశం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ ధనావత్ బికు నాయక్ , జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎన్ శోభారాణి , ఉపముఖ్య కార్యనిర్వాహణాధికారి డి విష్ణువర్ధన్ రెడ్డి , జడ్పిటిసిలు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన తూఫాన్

### బైక్ నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు పీపుల్స్ ఆస్పత్రికి తరలింపు

చింతపల్లి, వార్త మిర్రర్ ఫిబ్రవరి 16 అజాగ్రత్తగా తుపాను వాహనం నడిపి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టగా బైక్ నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 16 వ తేదీ శుక్రవారం సుమారు సాయంత్రం 5:45 గంటల సమయంలో టీఎస్ 07 యుజి 1893 ఫ్యాషన్ ప్రో బైక్ పైన బైకని పెద్దయ్య గ్రామం అందుగుల అనే వ్యక్తి కుర్మేడ్ ఫంక్షన్ కు హాజరై తిరిగి అతను స్వగ్రామానికి వెళ్ళుచుండగా కురుమేడు దగ్గర జేపీ వెంచర్ సమీపంలో ఎపి 22 వై 9710 తుఫాను వాహనం హైదరాబాద్ వెళ్తుండగా అతివేగంగా అజాగ్రత్తగా నడిపి బైక్ ను ఢీకొనగా ఫ్యాషన్ ప్రో నడుపుతున్నటువంటి బైకనిపెద్దయ్యకు కాలు చేయి విరగగా చికిత్స నిమిత్తం మాల్ పీపుల్స్ ఆసుపత్రికి పంపించడం జరిగిందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బీనమోని యాదయ్య తెలిపారు.



## ప్రపంచంలోనీ ప్రమాదకర వృత్తుల్లో జర్నలిజం ఒకటి జర్నలిస్టులపై దాడులను యుద్ధ నేరాల కింద పరిగణించాల్సిందే ఐక్యరాజ్యసమితి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 16 :గత మూడు దశాబ్దాలుగా జర్నలిజం ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన వృత్తులలో ఒకటిగా మారుతుందని ఇంటర్నేషనల్ ప్రెస్ ఇన్స్టిట్యూట్ తెలిపింది. తమ పనిని నిర్వహించే క్రమంలో 1600 మంది జర్నలిస్టులు మరణించారని యునెస్కో నివేదిక తెలుపుతున్నది. యునెస్కో అంచనాల ప్రకారం కేవలం పదికి ఒక కేసులో మాత్రమే ఈ నేరాలకు బాధ్యులు చట్టం ముందు విచారణను ఎదుర్కొంటున్నారు. అంతర్జాతీయ చట్టం, ఇతర ఒప్పందాల ప్రకారం జర్నలిస్టులకు వ్యతిరేకంగా జరిగే నేరాలను పూర్తిగా విచారించి బాధ్యులను గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకోవడంలో దేశాలు భయంకరమైన వైఫల్యాన్ని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అంతర్జాతీయ చట్టం ప్రకారం జర్నలిస్టులపై జరిగిన దాడులపై తక్షణమే, పూర్తిగా, స్వతంత్రంగా దర్యాప్తు చేయడం, బాధ్యులను విచారించడం ప్రభుత్వాల బాధ్యత.



## ఇబ్రహీంపుర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 16 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తాజా మాజీ ఎమ్మెల్యే మాజీ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఇబ్రహీంపుర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారినీ శుక్రవారంనాడు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుకు మార్చ్ 14 వరకు పెరిగిన గడువు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 16: ఉమ్మడి జిల్లాలైన "ఖమ్మం, నల్గొండ, వరంగల్" శాసన మండలి పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గంలో నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ గడువు ఫిబ్రవరి 6వ తేదీకి ముగిసినా.... కొత్త దరఖాస్తులను మార్చ్ 14 వరకు గడువు కొనసాగించారు.కావున ఇంకా ఎవరైనా మీ పరిధిలో ఓటరుగా నమోదు చేయించుకునే వారు కనుక ఉంటే తప్పక చేసుకోగలరు...."కావలసిన డాక్యుమెంట్స్"ఫోటో, ఆధార్ కార్డు,ఓటర్ ఐడి కార్డు,డిగ్రీ మెమో లేదా బి టెక్ లేదా ఓపెన్ డిగ్రీ మార్క్స్ మెమో , కన్వొకేషన్ సర్టిఫికేట్స్,మెయిల్ ఐడీ,ఫోన్ నంబర్.



## ఎల్బీనగర్ ఏసిపి గా బాధ్యతలు చేపట్టిన కృష్ణయ్యను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

ఎల్బీనగర్ ,16 ఫిబ్రవరి ఎల్బీనగర్ ఏసిపి గా బాధ్యతలు చేపట్టిన అమరగాని కృష్ణయ్య గౌడ్ ని ఏసిపి కార్యాలయం లోపలువురు రాజకీయ నాయకులు సంక్షేమ సంఘం నాయకులు కలసి పూలమాలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర గీత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కొండ జానయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జాల వెంకటరెడ్డిలు శుక్రవారం ఏసీపీని కలిసి పూలే బోక అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులుటైగర్ శ్రీనువాసు గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చనగాని వెంకన్న గౌడ్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,దుబ్బాక గోపాల్ రెడ్డి,ఎర్ర శేఖర్ గౌడ్,కడారి బాలకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ మండలం లో 1 కోటి 34 లక్షలతో 6 చెక్ డ్యాం ల నిర్మాణం,భూగర్భ జలాలు పెరిగాయి

### జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 16రాయికల్ మండలం లోని గ్రామ రైతు నాయకులతో కలిసి మేడిపల్లి మండలం తొంబారావుపేట గ్రామంలో డి 52 కెనాల్ తూము ద్వారారాయికల్ మండల గ్రామాలకు ఎస్ ఆర్ ఎస్ పి నీటిని వదలగా ఇట్టి డి52 తుమును పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ గారి సహకారం తో డి 52 కెనాల్ కు తుం ను 4 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయటం జరిగింది.తుం ఏర్పాటు తో చెరువులు జలజల సంతరించుకున్నయి.15 గ్రామాలకు నీటి సదుపాయం,భూగర్భ జలాలు పెరిగాయిరాయికల్ మండలం లో 1 కోటి 34 లక్షలతో 6 చెక్ డ్యాం ల నిర్మాణం,భూగర్భ జలాలు పెరిగాయి.రాష్ట్ర ఏర్పాటుకు ముందు వేసవిలో చెరువుల్లో చుక్క నీరు లేని పరిస్తితి...నేడు రాయికల్ లో 300 ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరిస్తితి..నేడు ఎస్ ఆర్ ఎస్ పి లో 38 టీఎంసీ ల నీరు ఉంది.ఎస్సారెస్పీ స్టేజ్ 1 ఆయకట్టు కు నీటి కొరత లేకుండా చూడాలి.ఎస్సారెస్పీ నీటిని వరద కాలువ ద్వారా మిడ్ మానేరు తో దిగువ ప్రాంతాలకు తరలించడం ఖండిస్తున్నా....ఎస్సారెస్పీ నీరు వరద కాలువ ద్వారా కిందికి తరలించవద్దు అని,ఎస్సారెస్పీ స్టేజ్ 1 ఆయకట్టు కు సాగు నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉంది.మేడిగడ్డ పిల్లర్ ను బాగు చేసి, ప్రాణ హిత ద్వారా దిగువ ప్రాంతాలకు నీరు తరలించాలి...జగిత్యాల రాయికల్, బీర్ పూర్,సారంగా పూర్ ,ధర్మపురి మండలాలకు నీటి కొరత రాకుండా చూడాలి అని అధికారులను కోరారు..ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ ఛైర్మెన్ మోర హనుమండ్లు, రాయికల్ పాక్స్ ఛైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మెన్ గన్నే రాజీరెడ్డి, కౌన్సిలర్ తురగ శ్రీదర్ రెడ్డి, ఎంపీపీ రాజ రత్నాకర్ రావు, నాయకులు భీమాయ్యా, సంగ రమేష్, ధర్మారెడ్డి, సంతోష్ రెడ్డి, భుంరెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న సింగరేణి కార్మికులకు విప్లవ జేజేలు

### -సిఐటియు నాయకులు వెంకట స్వామి

మందమర్రి ఫిబ్రవరి 16: వార్త మిర్రర్ ప్రతినిధిసిఐటియు తో పాటు జాతీయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా ఇచ్చిన సమ్మెలో భాగస్వామ్యమైన సింగరేణి కార్మికులకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సి ఐ టి యు) బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్ లు కార్మికులకు విప్లవ అభివందనాలు తెలిపారు.శుక్రవారం కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మెలో సింగరేణి కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారని వారు అన్నారు. కోల్ ఇండియాలో సమ్మె నోటీసు కలిసి ఇచ్చిన సిఐటియు,ఏఐటియుసి,ఐఎన్టి యుసి,హెచ్ఎంఎస్ సంఘాలు సింగరేణిలో మాత్రం కొన్ని సంఘాలు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకమంటూనే నిరసనలు తెలియజేస్తామని తోకముడ్చిన సంఘాలకు బుద్ధి చెప్పే విధంగా కార్మికులు చైతన్యవంతమై స్వచ్ఛందంగా ఇంటి వద్ద ఉండి సమ్మె చేసి బుద్ధి చెప్పారని వారు స్పష్టం చేశారు . ఇప్పటికైనా మంది బలం ఉన్నాయని అనుకుంటున్న పెద్ద సంఘాలు తమ వైఖరి మార్చుకుని కార్మికులను ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల పట్ల చైతన్యవంతం చేయాలి కానీ సమ్మె విచ్చిన్నానికి పూనుకోకుండా యాజమాన్యానికి అనుకూలంగా ఉండవద్దని వారు హితవు పలికారు. ఇంకా కొందరు నాయకులు ఫోన్లు చేసి డ్యూటీలకు రమ్మని పిలవడం ఏ విధంగా సరైందో ఆ కార్మిక సంఘం నాయకులు చెప్పాలని వారు డిమాండ్ చేశారు .ఒకవైపు కార్మికులు అవగాహనతో పోరాటాలకు సిద్ధమవుతుంటే తొడగొట్టి తోక ముడిచిన విధంగా నిరసనలు తెలిపే సంఘాల ఇకనైనా కార్మికుల పక్షాన నిలబడి కొట్లాడాలని ఎంతమంది ఉన్నది ముఖ్యం కాదని కార్మికులకు అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తూ పోరాటాల వైపుకు తీసుకెళ్లడమే సిఐటియు లక్ష్యమని వారు స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె చేస్తుంటే బొగ్గు గని కార్మికులుగా మా సంస్థ రక్షణకై భవిష్యత్తులోనూ పోరాడుతామనే విధంగా సమ్మె చేసిన కార్మికులందరికీ విప్లవానివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి అటంకం స్వార్థ ప్రయోజనాలకోసం అవిశ్వాసం నాటకం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 16రాయికల్ పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో భారతీయ జనతా పార్టీ పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ కల్లెడ సునీత ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఆటంకంగా మారిందనిప్రజలపై పట్టింపు లేదు స్వలాభం కోసం అవిశ్వాస తీర్మానం నాటకం తెరమీదికి తెచ్చారని అన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షులు కల్లేడ ధర్మపురి మాట్లాడుతు అవిశ్వాస తీర్మానం పెట్టిన టిఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రస్తుతం కనిపించడం లేదని, మీడియాలో గోవా వార్త కథనాలు రాజకీయాలను మరింత దిగ జార్చి అభివృద్ధి చేయడం చేతకాక ఇలాంటి నాటకాలకు పురిగొల్పుతున్నారని, కమిషన్లకు కక్కుకుర్తి పడి వారి పార్టీ నాయకులను వారే చేసే ప్రయత్నం చేశారని, దిగజారుడు రాజకీయాలకు పట్టణం కేంద్ర బిందువుగా తయారు చేస్తున్నారని, పట్టణ ప్రజలు భవిష్యత్తు ఎన్నికలలో అభివృద్ధికి ఆటంకంగా మారి లాభల కోసం స్వార్ధంగా వ్యవహరించే ఈ నాయకులను ఆదరించ వద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుర్మా మల్లారెడ్డి, రవి, సుమన్, బాన్న సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## బచ్పన్ అకాడమిక్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ఎల్బీనగర్ 16 ఫిబ్రవరివనస్థలిపురం హిల్ కాలనీలో గల బచ్పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను మెమోరియ పేరిట హరిహర కళాభవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ఆంధ్ర రాష్ట్ర బచ్పన్ అకాడమిక్ రీజినల్ డైరెక్టర్ కే .శ్రీకాంత్ రెడ్డి, రూపా రెడ్డి, రీజనల్ ఆపరేషన్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ కే .కౌశిక్ రెడ్డి ,ఆపరేషన్ ఎండ్ మార్కెటింగ్ కంట్రీ హెడ్ (రీజినల్ ఆఫీసర్ ఢిల్లీ) గిరీష్ మక్వాన, వనస్థలిపురం బచ్పన్ అకాడమిక్ స్కూల్ ప్రిన్సిపల్ ఎస్ .కల్పవల్లిలు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం కారణంగా వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చు అని గుర్తు చేశారు. కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానానికి దీటుగా విద్యార్థులు తమ ప్రతిభ పాటావాలు అభివృద్ధి చేసు కోవాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరింపజేశాయి. ఈ వార్షికోత్సవ వేడుకలను విజయ వంతం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని, అందుకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్లాస్టిక్ నిర్ము లిద్దాం..పర్యావరణాన్ని కాపాడుకుందాం

### పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

### సామాజిక కార్యకర్త పిల్లి సత్యనారాయణ



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16సిద్ధిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్లపల్లి గ్రామంలో 21-02-2024 నుండి 24.02.2024 వరకు జరుగబోయే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేయుచున్న భక్తులు ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆదేశానుసారం జాతరకు వచ్చే భక్తులందరూ పర్యావరణం పరిరక్షణ కోరకు ప్రతిఒక్కరు ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ గ్లాసులు వాడరాదని పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని,భక్తులు సామాజిక దూరం పాటిస్తూ మాస్కులు దరిస్తూ మీ యొక్క ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకొని వారి ఆశీస్సులు తీసుకోవాలని సామజిక కార్యకర్త సత్యనారాయణ కోరారు.



## బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలినాగెల్లి సుధాకర్ గౌడ్

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 16బారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు నాగెళ్ళి సుధాకర్ గౌడ్ అధ్యక్షతన శుక్రవారం రోజున మండల కేంద్రంలోనీ పార్టీ కార్యాలయంలో ఫిబ్రవరి 20 వ తేది నాడు భువనగిరి లో ప్రారంభమయ్యే విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరడం జరిగింది.తెలంగాణలో 17 ఎంపీ సీట్లు గెలుపే లక్ష్యంగా కేంద్ర మంత్రి వర్యులు,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జీ కిషన్ రెడ్డి విజయ సంకల్ప యాత్ర పేరుతో ఈనెల 20 వ తేదీన భువనగిరి పార్లమెంట్ పరిధిలో భువనగిరి నుండి ప్రారంభమయ్యే ఈ యాత్రను అన్ని నియోజకవర్గాలను కలుపుకుంటూ యాత్ర ప్రారంభమవుతుంది. ఈ యాత్రలో మండలం నుండి నాయకులు,కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ సన్నాహక సమావేశం ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా బూత్ లను పటిష్టం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మారోజు అనిల్ కుమార్,వెలిమినేటి వెంకటేశం,జిల్లా నాయకులు బందారపు రాములు,భచ్చు శ్రీనివాస్,పాక పుల్లయ్య,దయ్యాల వెంకటేశం,అవుల శ్రీనివాస్,ఏర్రబోలు జంగయ్య,మందుల నాగరాజు తదితరులు పాల్గోన్నారు.



## పదోతరగతి విద్యార్థులకు2024 పరీక్షల పై అవగాహన సదస్సు

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 16 పదవ తరగతి విద్యార్థులకు 2024 లో జరగబోయే పరీక్షలపై అవగాహన ప్రేరణ కార్యక్రమం శుక్రవారంనాడు మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం వీకే కన్వెన్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి సుషింధర్ రావు, ప్రముఖ పర్సనాలిటీ డెవలప్మెంట్ మోటివేటర్ లక్ష్మణ్ హాజరయ్యారు. విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలపై తగు సలహాలు సూచనలు, పరీక్షలు రాసే విధానంలో టెక్నిక్స్ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మూడు మండలాలు మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాలలో చదివే సుమారు 1200 మంది బి గ్రేడ్, సీగ్రేడ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండల నోడల్ అధికారిగా శ్రీనివాస్,మంచాల మండల్ నోడల్ అధికారిగా రాందాస్, వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్వాస ఉన్నంతవరకు పద్మారావు తోటే నా ప్రయాణం

### పార్టీ మారుతున్నట్టు గిట్టని వారి అసత్య ప్రచారాన్ని నమ్మొద్దు ... కార్పొరేటర్ రాసూరి సునిత



సికింద్రాబాద్, వార్త మిర్రర్,ఫిబ్రవరి 16..తాను పార్టీ మారుతున్నట్టుగా తనపై వస్తున్న నిరాధార ఆరోపణలు గిట్టని వారి అసత్యపు ప్రచారమని వాటిని నమ్మవద్దని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునిత అన్నారు.శుక్రవారం మెట్టుగూడ కార్పొరేటర్ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరాలని అందుకు తగిన ప్రతిఫలం, భవిష్యత్తు రాజకీయ ప్రయోజనం, ఉంటుందని గుర్తు తెలియని వ్యక్తులు తనను సంప్రది ంచారని ఆమె అన్నారు. పదవులు, పారితోషికం, శాశ్వతం కాదు మెట్టుగూడ ప్రజలకు ప్రజాసేవ చేయడం,ఎమ్మెల్యే పద్మారావు తోటే మా ప్రయాణం మాకు ప్రధానమని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఒత్తిడి చేస్తుండడంతో వారి ఆఫర్ ను తిరస్కరించి ఆవేదనకు లోనయ్యానని చెప్పుకొచ్చారు.ప్రధానంగా గత ఇరవై రోజులుగా మా కుటుంబము అనారోగ్యం, విషాదం, కారనంతో డివిజన్ కార్యక్రమాలకు ,కార్యాలయానికి ,ప్రజలకు, అందుబాటులో రాలేకపోయానని అన్నారు.ఇదే అదునుగా భావించిన కొంతమంది మేమంటే గిట్టని వారు బారాస నుండి కాంగ్రెస్ కి వెళ్తున్నారని,భారీ ఆఫర్ పొందారని అసత్య ప్రచారం చేయడం జరిగిందన్నారు.సాధారణ మహిళ కార్యకర్తగా సేవా కార్యక్రమాల ద్వారా ముందుకు సాగుతున్న నన్ను ఆదరించి మహిళ రాజకీయ నేతగా,మెట్టుగూడ డివిజన్ కార్పొరేటర్ గా గొప్ప అవకాశం కల్పించిన పద్మారావు గౌడ్ ను కాదని బారాసను వీడే ప్రసక్తే లేదని చివరి శ్వాస వరకు పద్మారావు తో నే మా ప్రయాణం ఉంటుందని ఆమె అన్నారు.అదేవిధంగా బారాస అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పెట్టిన భిక్షతో దర్జాగా జిహెచ్ఎంసి లో ఉన్నత పదవులు అనుభవించి డబ్బులకు అమ్ముడు పోయే వారికి రానున్న రోజుల్లో రాజకీయంగా తగిన గుణపాఠం చెబుతామని ఘాటుక హెచ్చరించారు.ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల చేత ఎన్నుకోబడ్డ కార్పొరేటర్ లను అధికార దురాహంకారంతో నజరానా,పదవుల ఆశ,చూపి గ్రేటర్ మేయర్ పీఠం వశపరచుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ కుట్రలను యువ నేత కేటీఆర్ పద్మారావుల సారథ్యంలో తిప్పికొడతామని అన్నారు.

## కారు ఢీకొని ఇద్దరు మృతి



మిర్యాలగూడ, ఫిబ్రవరి 16:-( వార్త మిర్రర్) కారు ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి సుమారు 11గంటలకు జరిగింది. మృతుల కుటుంబ సభ్యులు టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం శాంతినగర్ చెందిన రుద్రాక్ష రాంబాబు (38) కడప జిల్లా పులివెందులకు చెందిన మద్దెల శ్రీను (26)నార్కెట్ పల్లి - అద్దంకి రాష్ట్ర రహదారి నందిపాడు బైపాస్ వద్ద గల నవనీత వైన్స్ పర్మినెంట్ రూమ్ లో సప్లయర్లుగా పనిచేస్తున్నారని రాంబాబు, శ్రీను గురువారం రాత్రి విధులు ముగించుకొని బైక్ పై ఇంటికి వెళుతుండగా హైదరాబాదు నుంచి గుంటూరు వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు రాంబాబుకు భార్య విజయలక్ష్మి. ఇద్దరు పిల్లలు ఉన్నారు. శ్రీను కుటుంబ సభ్యుల వివరాలు తెలియ రాలేదు. ప్రస్తుతం అతను పట్టణంలోని సుందర్ నగర్లో నివాసం ఉంటూ పని చేస్తున్నాడని తెలిసింది. సంఘటన స్థలానికి టూ టౌన్ పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టెమ్ నిర్వహించారు. శీను మృతదేహన్ని మార్చురిలో భద్రాపర్చారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి ఎస్సై డి మహేందర్ లాల్

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 16యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో సైబర్ నేరలపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై డి మహేందర్ లాల్ అన్నారు.మండలంలోని రెడ్ల రేపాక గ్రామంలో శుక్రవారం నేరాలు,చైన్ స్నాచింగ్,సైబర్ నేరాలపై ప్రజలకి అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగాయని ఆన్లైన్ మోసాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు బ్యాంకు అధికారులుగా మాట్లాడే వారిని, రుణాలు ఇప్పిస్తామని చెప్పే వారిని నమ్మొద్దు అన్నారు.ఎవరైనా గ్రామాలలో అనుమనాస్పదంగా కనిపించినట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని,మోసపూరిత ఫోన్ కాల్స్ లకు,మెసేజ్ లకు స్పందించవద్దని, ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు.



వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 16

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో కొత్తగా నియమితులైన ఏసీపీ కె.పీటర్ వత్సల రాజును మర్యాద పూర్వకంగా కలిసి, అభినందనలు తెలిపిన బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మహేష్ గౌడ్, మాజీ రైల్వే బోర్డు మెంబెర్ లయన్ కె.వి రమేష్ రాజు.



## బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పుకొట్టాలి

### రైతు సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలో చేస్తున్న ఆందోళనకు మద్దతుగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ

మిర్యాలగూడ, ఫిబ్రవరి:-16 (వార్త మిర్రర్)మరోసారి మోడీ అధికారంలోకి వస్తే దేశం వినాశనమే అవుతుందని, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టారని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం దేశవ్యాప్త గ్రామీణ నిర్వహించారు అందులో భాగంగా మిర్యాలగూడలో సుందరయ్య పార్క్ నుండి రాజీవ్ చౌకు మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలో మోడీ ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడని ఆరోపించారు ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రైవేటుకు దార దత్త%శీ% చేసి ఆ సంస్థలను నిర్వీర్యం చేశారని విమర్శించారు ఆదానీ, అంబానీ లకే ప్రజల సంపదను అప్పజెప్పి దేశాన్ని అప్పుల పాలు చేశారన్నారు. వ్యవసాయ రంగాన్ని కూడా ప్రైవేట్ శక్తులకు అప్ప చెప్పాలని కుట్రలో భాగంగా కొత్త వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చారని గుర్తు చేశారు దేశవ్యాప్తంగా రైతులు పెద్ద ఎత్తున ఢిల్లీలో ఆందోళన చేయడం వల్ల మోడీ వెనక్కి తగ్గేదని ఆ చట్టాలను పూర్తిగా రద్దు చేయలేదని చెప్పారు. వెంటనే ఆ చట్టాలను రద్దుచేసి రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆ ఉద్యమంలో చనిపోయిన రైతుల కుటుంబాలకు అధికారం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు కనీస మద్దతు ధర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఒకేసారి రుణమాఫీ చేయాలని 60 ఏళ్లు పైబడిన రైతులకు పెన్షన్ ఇవ్వాలన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ నాలుగు కొత్త చట్టాలను తీసుకొస్తున్నారని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి అన్నారు కనీస వేతనం అమలు చేయాలన్నారు. కాంటాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్ట పరిచి 14 నిత్యవసర వస్తువులు అందించారు ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బంటూ వెంకటేశ్వర్లు, తిరుపతి రామ్మూర్తి భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, ఆయా కార్మిక సంఘాల నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి ఎండి చాంద్ పాషా ఎండి సయ్యద్, బొందు పార్వతీ, జూలకంటి మల్లీశ్వరి, రషీదా, శ్రీనివాస్ రెడ్డి, పిల్లుట్ల సైదులు, రామచంద్ర, చౌగానీ వెంకన్న, అంజిబాబు, రవి నాయక్, వలపట్ల వెంకన్న, ఎర్రభూతు పద్మ, ఎస్కే షమీం, బైరెడ్డి రాణి, కరిమున్నిసా బేగం, తదితరులు పాల్గొన్నారు.



## చింతపల్లి మండల అభివృద్ధి అధికారిగా సి సుజాత

చింతపల్లి, వార్త మిర్రర్ ఫిబ్రవరి 16 చింతపల్లి మండల అభివృద్ధి అధికారిగా శ్రీ సుజాత శుక్రవారం ఉద్యోగబాధ్యతలు స్వీకరించారు. గతంలో సంగారెడ్డిలో విధులు నిర్వహించినట్టు తెలిపారు. ఇక్కడ పని చేసినటువంటి ఎంపీడీవో రాజు ఖమ్మం బదిలీపై వెళ్లారు. విధుల్లో చేరిన ఎంపీడీవోను మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది శాలువాలతో సన్మానించి ఆనందం వ్యక్తం చేశారు. మండలంలో అందరి సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చింతపల్లి ఎంపీడీవో సి.సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ జీవన్ సింగ్, సూపర్డెంట్ సోమేశ్వరరావు, కంప్యూటర్ ఆపరేటర్ సోమరాజు సాయి, దేవదానం, అంజయ్య, రజాక్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పట్టు వస్త్రాలంకరణకు హాజరైన తీదేడు కాంగ్రెస్ నాయకులు

చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 16 తీదేడు గ్రామానికి చెందిన కొరివి యాదగిరి భాగ్యశ్రీ కూతురు నూతన పట్టు వస్త్రలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న తీదేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యక్రమానికి హాజరైన మాజీ సర్పంచ్ లు కాయితి జితేందర్ రెడ్డి,దాసరి శ్రీనివాస్ యాదవ్, తీదేడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శివర్ల శంకర్ యాదవ్,మర్రు మీనారావు, కలగొని రాజశేఖర్,గునమోని శ్రీనివాస్, వడ్లకొండ యాదయ్య,శ్రీను,బొడ్డు యాదగిరి,సందే లక్ష్మయ్య,నెలపట్ల మురళి,బలగొని శ్రీను,మర్రు వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## దేవరకొండ నూతన ఎంపీడీవో గా బాధ్యతలను స్వీకరించిన సుదర్శన్ రెడ్డి



దేవరకొండ ఫిబ్రవరి 16 వార్త మిర్రర్ :దేవరకొండ మండలం శుక్రవారం నాడు నూతన ఎంపీడీవో గా జే. సుదర్శన్ రెడ్డి పదవి బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల దేవరకొండ మండలంలో ఎంపీడీవో గా పని చేసిన శర్మ సిద్దిపేట జిల్లా ములుగు మండలానికి బదిలీ కావడంతో వికారాబాద్ జిల్లాలో తాండూరు మండలంలో ఎంపీడీవో గా పని చేసిన సుదర్శన్ రెడ్డి బదిలీపై దేవరకొండ మండలానికి వచ్చారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ పని చేసి బదిలీపై కొండమల్లేపల్లి మండలానికి వెళ్లిన సి వి ఎన్ రావు. వారి స్థానంలో దేవరకొండ మండలానికి నూతన ఎంపీఓ గా బాధ్యతలను స్వీకరించిన టీ నీలిమ. నూతన ఎంపీఓ బాధ్యతలు చేపట్టిన నీలిమ కొండమల్లేపల్లి మండలంలో సేవలందించి దేవరకొండ మండలానికి నూతన ఎంపీఓ పదవి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో ఎంపీవో లను ఆహ్వానించిన దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్.ఈ సందర్భంగా దేవరకొండ మండలం ఎంపీడీవో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ సెక్రటరీలు కార్యాలయ సిబ్బంది వారిని సందర్భంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు...



## రాష్ట్ర క్రీడల పోటీల్లో పాల్గొంటున్న యాదాద్రి భువనగిరి జట్లు

ఆలేరు వార్త మిర్రర్ ఫిబ్రవరి 16: ఆలేరు జడ్పీ హెచ్ ఎస్ మైదానంలో ఈ నెల 11 తారీఖున జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కబ్బడి బాల బాలికల జట్లు సెలెక్ట్ అయినాయి. సెలెక్ట్ అయినా ఈ జట్లు ఈనెల 16నుండి 19 వరకు సూర్యాపేటలో జిల్లా చింతలపాలెం లో జరుగు రాష్ట్ర కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న జట్లకు వీడ్కోలు తెలిపారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులు రేగు బాల నర్సయ్య అందజేశారు. మరియు బస్సు రవాణా ఖర్చులు అసోసియేషన్ ఉపాధ్యక్షులు బుర్ర మహేందర్ అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం. కాంగ్రెస్ ఆలేరు నాయకులు లోకేష్. కాసుల భాస్కర్. అసోసియేషన్ కోశాధికారి గంధమాల కుమార్. సహాయ కార్యదర్శి పూల చంద్రకుమార్. అచ్చిన సురేందర్. మంగళగిరి నరేష్. యాట సందీప్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడ నూతన మునిసిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన యూసఫ్



మిర్యాలగూడ, ఫిబ్రవరి 16:- (నవభూమి ప్రతినిధి) మిర్యాలగూడ మునిసిపల్ కమిషనర్ గా ఎండి. యూసఫ్ శుక్రవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. జిహెచ్ఎంసిలో డిప్యూటీ కమీషనర్ గా, ఇబ్రహీంపట్నం కమీషనర్ గా పని చేసిన రాష్ట్రంలో కమిషనర్ల బదిలీల్లో భాగంగా మిర్యాలగూడ వచ్చారు. ఆయనకు ఎఇ ఆశీమ్ బాబా, రెవిన్యూ ఆఫీసర్ కళ్యాణి, అకౌంటెంట్ దేవి, పర్యావరణ ఇంజినర్ శేత లు స్వాగతం పలికారు. మునిసిపల్ కమీషనర్ పూర్ణచంద్రతో సహా మునిసిపల్ ఇంజనీర సాయి లక్ష్మి, ఏఇ ఆశిమ్ బాబాలు కూడ బదిలీ అయ్యారు.

## జేఈఈ మెయిన్స్ అర్హత సాధించిన డిండి ఆదర్శ కళాశాల విద్యార్థులు

### నీట్, ఎంబీబీఎస్, ఎంసెట్ ఫలితాల్లో కళాశాలకు వన్నె తెచ్చిన విద్యార్థులు

### కళాశాల ప్రిన్సిపల్ కరుణాకర్ రెడ్డి



డిండి ఫిబ్రవరి 16 వార్త మిర్రర్ ::డిండి మండల కేంద్రంలోజేఈఈ మెయిన్స్ -2024 ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఇటీవల విడుదల అయిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో డిండి ఆదర్శ పాఠశాల,కళాశాలకు చెందిన వి. మాధవి, కె.రాజేశ్వరి, పి.శరత్, శ్రీకాంత్, సాయి కిరణ్ అర్హత సాధించినందుకు కళాశాల ప్రిన్సిపల్ కరుణాకర్ రెడ్డి, ఫ్యాకల్టీ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కరుణాకర్ మాట్లాడుతూ... గత సంవత్సరం మెయిన్స్ కు నలుగురు, ఈ విద్యా సంవత్సరం ఐదుగురు అర్హత సాధించి కళాశాలకు వన్నె తెచ్చినందుకు చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ విధంగా ప్రతి సంవత్సరం జేఈఈ మెయిన్స్ తో పాటు నీట్, ఎంబీబీఎస్, ఎంసెట్ తదితర కాంపిటేటివ్ పరీక్షలతో పాటు ఎన్ఎంఎంఎస్ లో కూడా స్కూల్, కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. స్కూల్, కళాశాల అధ్యాపక బృందం రోజువారి తరగతుల నిర్వహణతో పాటు కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, మోటివేషనల్ గైడ్ గా ఉండడంతోపాటువిశాల మైన లైబ్రరీ, డిజిటల్ తరగతుల నిర్వహణ వారి విజయాలకు కారణమయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ... జేఈఈ మెయిన్స్ లో భారత సాధించడం చాలా ఆనందంగా ఉందని, మా ప్రిపరేషన్కు లైబ్రరీ లో బుక్స్ తో పాటు అనుభవం గల అధ్యాపకులు బోధించి కాంపిటేటివ్ జేఈఈ మెయిన్స్ లో అర్హత సాధించడానికి సఫలీకృతం చేశారని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. అభినందించిన వారిలో ప్రిన్సిపల్ కరుణాకర్ రెడ్డి, అధ్యాపకులు రఘునందన్, అంజయ్య, జయంతి, ఆంజనేయులు, నాగరాజు, తదితరులున్నారు.




## గ్రామీణ బంద్ లో భాగంగా మిల్లుల వద్ద ఎస్కేఎం నిరసన

మిర్యాలగూడ, ఫిబ్రవరి 16:-( వార్త మిర్రర్) దేశ వ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కెఎం) కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు ,కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా గ్రామీణ బందులో భాగంగా బాదలాపురం మిల్లుల దగ్గర నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఏఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ చరిత్ర ఆత్మకమైన రైతంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని, సహకార రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తుందని రైతులపై పెట్టిన అక్రమ కేసులను విపరీ ఉపసంహరించుకోలేదన్నారు ఆందోళన సందర్భంగా చనిపోయిన 50 రైతు కుటుంబాలకు పరిహారంగా లేదు, ఉపా చట్టంతో రైతు నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలులో పెడుతున్నది వామపక్ష ఒత్తిడి వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగారిచేందుకు పూనుకున్నదన్నారు బడ్జెట్లో క్రమంగా నిధులు తగ్గిస్తుందన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులపై పెట్టిన పెట్టుబడికి 50% కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసే చట్టం చేయాలన్నారు పేద మధ్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలన్నారు కేంద్ర హొంమంత్రి అజయ్ మిశ్రను మంత్రివర్గం నుండి తొలగించి ఆయన పేరు చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలని, 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి, విద్యుత్ సవరణ బిల్లు 2022 సంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఐఎఫ్టిడబ్లు రాష్ట్ర అధ్యక్షురాలు వస్కుల సైదమ్మ ఎఐఎఫ్టిఎస్ రాష్ట్ర కోశాధికారి పోతుగంటీ కాశి ఎఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, ఎఐఎఫ్టిడబ్లు జిల్లా అధ్యక్షులు జ్యోతి ఎఐసీటీయు ఆశీర్వాదం వీరన్న రవి సైదా శంకర్ ఉప్పలమ్మ, గురవయ్య, యశోద పాల్గొన్నారు.




## మిర్యాలగూడ డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 16:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ డిఎస్పీగా కె. రాజశేఖర్ రాజు శుక్రవారం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న పి. వేంకటగిరి నుండి బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ ఎసిపి పని చేస్తున్న ఆయన బదిలీపై మిర్యాలగూడకు వచ్చారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు. సైబర్ నేరాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. శాంతిభద్రతల, దొంగ తనాల నివారణలో ప్రజా సహకారం అవసరమన్నారు. ఆయనకు ఒన్, టూ, రూరల్ ఇన్స్పెక్టర్లు దుర్గాప్రసాద్, నాగార్జున, వీరబాబు, ఎస్ఐలు స్వాగతం పలికారు.




## రాయికల్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పై వీగిన అవిశ్వాసం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 16రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి లపై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయినట్లు ఆర్డీఓ నరసింహమూర్తి తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ప్రత్యేక సమావేశానికి 12 మంది సభ్యులకు గాను ప్రతిపక్షానికి చెందిన ఇద్దరు సభ్యులు హాజరైనట్లు తెలిపారు. దీంతో చైర్మన్ మోర హనుమాండ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి లపై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయినట్లు అయింది. దీంతో గత కొద్ది రోజులుగా సాగుతున్న ఉత్కంఠకు తెరపడినట్లయ్యింది.



## కాంగ్రెస్ పార్టీ దాచారం గ్రామ శాఖ అధ్యక్షునిగా సూరారం నవీన్ ఎన్నిక

వార్త మిర్రర్ మోత్కూర్ ఫిబ్రవరి 16

మోత్కూరు మండలం దాచారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా సూరారం నవీన్ ఎన్నిక కావడం హర్షనీయమన్నారు యువ నాయకులు శ్రీరాముల నరేష్ యాదవ్ .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాచారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా సూరారం నవీన్ .ఉపాధ్యక్షుడిగా అంతటి సంతు ఎన్నిక కావడం యువకులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తున్నారన్నారు .రాజకీయ కుటుంబ నేపథ్యంలో ఎన్నుకోవడం కాకుండా ఇలా రాజకీయాలలో రాణించాలనుకుంటున్నటువంటి యువకులను ఎన్నుకోవడం అందరూ హర్షించదగ్గ విషయం అని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మంగ పండ్ల మల్లయ్య .పడమటి ధర్మయ్య. మరి లింగయ్య .అంతటి స్వామి .మనోజ్ ,మహేష్ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



## సమ్మె కు సంఘీభావంగా ఏఐ టియుసి రాస్తారోకో

మందమర్రి ఫిబ్రవరి 16: వార్త మిర్రర్ ప్రతినిధి కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా రైతు సంఘాలు,జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త బంద్ శుక్రవారం పట్టణంలో ప్రశాంతంగా ముగిసింది. భారత్ బంద్ సమ్మెలో భాగంగా పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు, కార్మికులకు, కర్షకులకు, పేదలకు, మోటర్ వెహికల్స్ డ్రైవర్లకు, కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేసి, 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలనే డిమాండ్లతో దేశవ్యాప్త గ్రామీణ బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో సహకరించించిన ప్రతి ఒక్కరికీ కృత్ణతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగ పరిశ్రమలను బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టడాన్ని విరమించుకోవాలని, బొగ్గు బ్లాకులను ప్రైవేటు వ్యక్తులకు వేలం ద్వారా అమ్మకాన్ని నిరసిస్తూ కార్మిక చట్టాలను, రైతు చట్టాలను కాపాడాలని, అనూహ్యంగా పెరుగుతున్న పెట్రో ధరలతో పాటు గత పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు పరచకుండా మత రాజకీయాలతో దేశాన్ని కలుషితం చేస్తూ కార్మిక ప్రజా కంటక ప్రభుత్వంగా మారిందని నాయకులు విమర్శించారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం తమ పద్ధతులను మార్చుకొని, కార్మిక రైతు చట్టాలను కాపాడాలని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని,బొగ్గు బ్లాక్ ల అమ్మకాన్ని విరమించి ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడి భారతదేశ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని లేనియెడల రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కార్మికులు రైతులు ఉద్యోగస్తులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సందర్భంగా పట్టణ ఆటో యూనియన్ మొయ్య రాంబాబు ఆధ్వర్యంలో బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ చర్చల కమిటీ మెంబర్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్, బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్, బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, బెల్లంపల్లి బ్రాంచ్ సహాయ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్, నాయకులు పెద్దపెల్లి బానయ్య, టేకుమట్ల తిరుపతి, ఆంటోనీ, దినేష్, పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్,మర్రి కుమార్, మస్కా భూమయ్య,కొత్తపల్లి శ్రీను, పిట్ నాయకులు గుమ్మడి సంపత్, రాజేష్ యాదవ్, కన్నం వేణు, నాగేష్ నాయక్, సట్ల కొండయ్య, ప్రేమ్ లాల్, సాదుల సంపత్, శివాజీ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు

దేవరకొండ ఫిబ్రవరి 16 వార్త మిర్రర్ ::దేవరకొండ పట్టణంలో వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి మహిళలు ఆట పాటలతో పాటు రంగవల్లికలు రంగవల్లికలు వేసినా వారి లో గెలుపొందిన మహిళలకు ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్టిక్ ఇన్చార్జ్ లక్మారపు మల్లయ్య,జోన్ చైర్మన్ నీలా సంజీవ కుమార్,వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తోనుకునూరి విజయ, కార్యదర్శి మంచుకంటి పద్మ, కోశాధికారి కుంచకూరి శిరీష, ప్రపంచ ఆర్యవైశ్య మహిళా విభాగ్ అధ్యక్షురాలు చేదేళ్ల శ్రీదేవి,గుమ్మడవల్లి మహాలక్ష్మి,శిలా చంద్రకళ,కర్ణాటి జ్యోతి, కుంచకూరి రవళి, గార్లపాటి లీలావతి, రాచమల్ల శైలజ,గోవిందు శైలజ,పద్మజ,దొడ్డిశారద,బెజవాడ దివ్య పాల్గొన్నారు..



## తుర్కయంజాల్ మున్సిపాలిటీ ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి
## 35 కోట్ల 17 లక్షల బడ్జెట్ కు కౌన్సిల్ ఆమోదం

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: తుర్కయంజాల్ మున్సిపాలిటీ ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కౌన్సిల్ సభ్యులు కృషి చేయాలని చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తుర్కయంజాల్ పురపాలక సంఘ పరిధిలోని రాగన్నగూడ వార్డు కార్యాలయంలో చైర్ పర్సన్ అధ్యక్షతన 35 కోట్ల 17 లక్షల బడ్జెట్ కు కౌన్సిల్ ఆమోదం తెలపింది. మొత్తం పుర ఆదాయం 28 కోట్ల 87 లక్షలు కాగా, వివిధ వివిధ గ్రాంటుల ద్వారా ఆదాయం 4 కోట్ల 80 లక్షలు, హరిత హారం బడ్జెట్ 2 కోట్ల 88 లక్షలు అని తెలపటం జరిగింది. ఈ సంధర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాలనీలలో మౌళిక వసతుల కృషి, 1/3 వంతు నిధులను పురపాలక సంఘంలో విలీనమైన ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన, మైనార్టీ ప్రజల అభివృద్ధికి, మురికి వాడ అభివృద్ధికి కేటాయింపులు చెయ్యడం జరిగిందన్నారు. తొర్రూర్ వార్డులో పీహెచ్ సి నిర్మాణం, హెచ్ఎండిఏ ఫండ్ ఖర్చు వివరాలు, సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా రోడ్ల నిర్మాణం ఎస్సీ, ఎస్టీ కాలనీలలో అభివృద్ధికి ప్రత్యేక నిధి పెద్ద వార్డులలో మౌళిక వసతుల కల్పనకు కృషి, హరిత హారం, ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమలు వంటి అంశాలు చర్చకు వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ హరిత ధన్ రాజ్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ, ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి,¯ ఉషా కుమారి, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## భారతీయ జనతా పార్టీ ఆలేరు అసెంబ్లీ ప్రవాస్ యోజన సమావేశం

ఆలేరు వార్త మిర్రర్ ఫిబ్రవరి 16:భారతీయ జనతా పార్టీ ఆలేరు అసెంబ్లీ ప్రవాస్ యోజన సమావేశం అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణం కమలమ్మ జనర్ధాన్ ఫంక్షన్ హల్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ తో కలసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా మండల నాయకులు శక్తి కేంద్రం ఇంచార్జ్, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ భారత్ బంద్ విజయవంతం

చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 16దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గ్రామీణ భారత్ బంద్ చింతపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో శుక్రవారం ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, ఆధ్వర్యంలో ప్రస్తారోకో నిర్వహించి సమస్యలపై పలు డిమాండ్లు చేశారు. మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ప్రజలపై తీర తీవ్ర భారాలను మోపుతున్నారని నిత్యవసరగుల ధరలు నియంత్రించడంలో వైఫల్యం చెందిందని పేర్కొన్నారు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న వాగ్దానాన్ని గాలికి వదిలేసారని, రైతాంగం కోరుకున్న కనీస మద్దతుధర చట్టబద్ధత కల్పించడంలో హామీ నిలబెట్టుకోలేని విమర్శించారు. కార్మిక చట్టాలను బలహీనం చేసే నాలుగు రకాల లేబర్ కోడులను సిద్ధం చేసి కార్మికుల ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చిందని ఆందోళన వ్యక్తం తీశారు. ప్రజా వ్యతిరేకతను రాజకీయంగా ఎదుర్కోలేక రామాలయం ప్రారంభోత్సవాన్ని ముందుకు తెచ్చి హిందుత్వ రాజకీయాలతో ఓటు బ్యాంకు పెంచుకొని తిరిగి అధికారంలోకి రావాలని సిద్ధమవుతుందని విమర్శించారు. ఎఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు, మాడుగుల సైదులు,మల్లోజు శేఖరా చారి , వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షు కార్యదర్శులు, వింజమూరు నరసింహ్మా,మాధగోని యాదయ్య, వేముల బుచ్చయ్య, సంబారి శంకర్, గుండ్లపల్లి ఇద్ది రాములు, రైతు సంఘం నాయలు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఒట్టి కోటి శ్రీకాంత్, వెంకటమ్మ పార్వతమ్మ, శ్రీకాంత్ లక్ష్మమ్మ ,యాదమ్మ ,రాములు ,,తదిరులు పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్ మహిళా అని అవిశ్వాస తీర్మానం పెట్టారా
### ఎం లబ్ధి చేకూరిందొ ప్రజలకు
### బిఆర్ ఎస్ కౌన్సిలర్ లు చెప్పాలి
### రాయికల్ పురపాలక ఫ్లోర్, లీడర్ మ్యాకల అనురాధ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 16రాయకల్ పట్టణంలో అవిశ్వాస తీర్మాన ప్రక్రియ ప్రజల్లో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠత రేగిందని, అవిశ్వాస తీర్మానం పెట్టిన పదిమంది కౌన్సిలర్ లు ఒకే పార్టీకి చెందిన ఒకే కుటుంబంలో ఉండేవారని వాళ్ళు ఎమి ఆశించి అవిశ్వాసం పెట్టారో ప్రజలకు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని, వైస్ చైర్మన్ గల రమాదేవి గత మూడు సంవత్సరాలుగా వారికి నచ్చడం లేదని , వైస్ చైర్మన్ మహిళా కాబట్టే మీకు నచ్చడం లేదా అని రాయికల్ పురపాలక ఫ్లోర్ లీడర్ మ్యాకల అనురాధ ప్రశ్నించారు. వారికి వ్యతిరేకంగా తీర్మానం పెట్టి మరల వారం రోజులకే వెనక్కి తగ్గిడం వెనుక చైర్మన్ వైస్ చైర్మన్ వారికి నచ్చడం వెనుక ఏం జరిగిందో ఎం లావాదేవీలు, రాజకీయ లబ్ధి, స్వ ప్రయోజనాలు ఏం నెర వేరాయో ప్రజలకు బిఆర్ఎస్ కౌన్సిలర్ లు చెప్పాలని డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా పురపాలక సంఘంలో పారిశుద్ధ్య లేమి ఏర్పడిందని చెత్త ఆటోలు నడవడం లేదని సిబ్బంది లేరని ఫాగింగ్ చేయకపోవడంతో ప్రజలు అనారోగ్యాల పాలయితున్నారని , ప్రజా సంక్షేమం గాలికి వదిలేసి స్వలాభపేక్షతో జల్సాలు, స్వార్థ ప్రయోజనాలకు చేకూర్చుకోవడం కోసం ఇలా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు స్వార్థపరులైన వారి కాకుండా నిత్యం ప్రజల్లో ఉండే మా నాయకులను భవిష్యత్తు ఎన్నికల్లో ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.



## పతంజలి యోగ ఆధ్వర్యంలో రథ సప్తమి వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి:-16 %ళి%వార్త మిర్రర్) రథ సప్తమి పండుగ సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో పతంజలి యోగ సాధకులచే నిర్వహించిన రథ సప్తమి వేడుకల్లో ముఖ్య అతిథి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొన్నారు. ఆయన సమక్షంలో 30 మంది యోగ సాధకులచే సూర్య నమస్కారాలు చేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## శ్రీ మార్కండేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన
### చేనేత సహకార సంఘం అధ్యక్షులు
### బోల్ల విఠలయ్య, బిజెపి నేత వంగరి రఘుపతి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి 25 వార్షికోత్సవ ,జాతర సందర్భంగా మార్కండేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన, సంస్థాన్ నారాయణపురం చేనేత సహకార సంఘం పర్సన్ ఇన్చార్జి అధ్యక్షులు బొల్ల విఠలయ్య, మాజీ చేనేత సహకార సంఘం డైరెక్టర్ మాజీ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, బిజెపి నాయకులు వంగరి రఘుపతి, ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం భక్తులు చేనేత సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## రైతు సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం విఫలం : గోడిశాల రామనాథం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 16(వార్త మిర్రర్):

దేశవ్యాప్తంగా అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ నందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో హాజరైన కార్యకర్తలు స్థానిక నాయకుల సమక్షంలో నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య, పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే రైతుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం బడా వ్యాపారస్తులకు, దోపిడీదారులకు కొమ్ముకాస్తుందని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని అన్నదాతల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. దేశవ్యాప్తంగా బందుకు ట్రేడ్ యూనియన్లు, రైతన్నలకు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టామని, రైతుల డిమాండ్లు పరిష్కరించకుంటే బిజెపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు గట్ల శ్రీనివాసరెడ్డి, బోడ రమేష్, బండారు సాంబయ్య, ఆరే శంకర్, నరసింహులు, కొంబత్తిని శ్రీను, నవాతి శ్రీను, స్వతంత్ర రెడ్డి, వార శంకర్, తాలూరి కాంతారావు, పూనం వెంకటేష్, కొమరం వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శివభక్త మార్కండేయ స్వామి 38,వ వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 16 చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 11,వ వార్డులో శ్రీ శివభక్త మార్కండేయ స్వామి 38,వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.శ్రీశ్రీశ్రీ భద్రావతిదేవి భావనారుషి స్వామి వారల కళ్యాణ మహోత్సవము పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదనంతరం చైర్మన్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గోశిక నరసింహా లక్ష్మి దంపతులు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్స్ పోలోజు శ్రీధర్ బాబు, బొడిగే బాలక్రిష్ణ, నాయకులు ఎస్ ఎంపిపి చిక్క నరసింహా, బొబ్బిల్ల మురళి, బడుగు మాణిక్యం, ఎర్రసాని సతీష్ యాదవ్, గోశిక వినయ్, స్వామి,అంజయ్య, గుర్రం పాండురఘం, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు...



## శ్రీ మహాగణపతి నవగ్రహ కనకదుర్గ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ

చందంపేట ఫిబ్రవరి 16 వార్త మిర్రర్ :చందంపేట మండలం గాగిల్లా పురం గ్రామంలో శ్రీ మహాగణపతి నవగ్రహ కనకదుర్గ ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం వేడుకల కరపత్రాన్ని శుక్రవారం నాడు దేవరకొండ పట్టణంలో గాగిల్లా పురం గ్రామ ఎంపిటిసి తంగిళ్ల రజిత రామకృష్ణారెడ్డి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు వేడుకలు జరుగుతాయని ఆయన తెలిపారు. 17వ తేదీన ఉదయం సుప్రభాత సేవ కలశ తీర్థ సేకరణ శ్రీ మహాగణపతి పూజ పుణ్య హవాచవనం అంకురార్పణ గ్రామ దేవత వాహనములు మంటపు పూజలు మహా నివేదన పూజా హెూమంలో జరుగుతాయని వారు తెలిపారు. 18వ తేదీన ప్రాతకాల పూజాదులు మహా నివేదన మహా మంగళహారతి సాయంత్రం కుంకుమార్చనలు శిల్ప మొదలు 19 తేదీ నాడు దేవతా ప్రతిష్టలు పూర్ణాహుతి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం, అఖండ అన్నదానం ఉంటుందని వారు తెలిపారు. ప్రతిష్ట మహోత్సవంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆ భగవంతుని కృపాకటాక్షాలు పొందాలని ఆయన కోరారు. వారితో పాటు ఎల్లయ్య,రమేష్,నాగరాజు, రాజు, శంకర్,శ్రీను,వెంకటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు



## తహశీల్దార్ కు మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ కలిసిన మండల నాయకులు

చందంపేట ఫిబ్రవరి 16 వార్త మిర్రర్ :చందంపేట మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో నూతనంగా తహశీల్దార్ కు ఎం.శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించిన వారిని శుక్రవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాలతో సత్కరించారు. తాసిల్దార్ ను కలసిన వారు రమావత్ విజయ నాయక్, సిపిఐ మండల నాయకులు టీయూడబ్ల్యూజే 143 మండల అధ్యక్షులు వాంకునావత్ సుభాష్ నాయక్, సపావట్ రాజేష్ నాయక్,నేనవత్ పంతులాల్ నాయక్ ఉన్నారు.



## సెంట్రింగ్, నిర్మాణ కూలీలాకు స్థానికంగా ఉపాధి కల్పించాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

చందంపేట ఫిబ్రవరి 16 వార్త మిర్రర్ స్థానిక ఉన్నవారికి పని కల్పించాలని సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటయ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చందంపేట మండలం పోలేపల్లి గ్రామం గడిచిన కొద్ది కాలంలోనే నాలుగు కూడలి చౌరస్తాగా దినదినాభివృద్ధి చెందుతూ ఉంది. వాటిలో భాగంగా నిర్మాణాలు కూడా జోరుగా సాగుతున్నాయి. చుట్టుపక్కల బాగా అభివృద్ధి చెందడంతో స్థానికంగా ఉన్నవారు సేవాలాల్ మహారాజ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్, సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ గా ఏర్పడినప్పటికీ వారికి ఎటువంటి ఉపాధి లభించడం లేదని యూనియన్ అధ్యక్షులు వెంకటయ్య అన్నారు. స్థానికంగా ఉన్నవారికి పని దొరకడం లేదని బయట నుండి వచ్చిన వారికి ఉపాధి లభిస్తుందని వారు అన్నారు. నిర్మాణాలు జోరుగా సాగుతున్నప్పటికీ స్థానికంగా ఉన్న వారికి ఉపాధి దొరకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. తమ గలగైనా ఉపాధి కల్పించాలని చందంపేట మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు నూతన బిల్డింగ్ నిర్మాణంలో సెంట్రింగ్ పని ఉంచాలని బయట నుండి వచ్చి పని చేసుకునే వారికి స్థానికంగా ఉన్న వారి కే ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వపరంగా వారి సంఘం తరపున కూడా రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని పోలీసువారికి తెలియజేశారు. వారితోపాటు సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు సేవ్య నాయక్, శంకర్ బోడియ, సెంట్రింగ్ యూనియన్ కార్మికులు రవీందర్ ఎస్ కె లతీఫ్ జంగయ్య శ్రీను పత్య జగన్ వెంకటయ్య రమేష్ తదితరులు ఉన్నారు..



## శ్రీ మార్కండేశ్వర జాతర మహోత్సవానికి విచ్చేసిన ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు - ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్. వార్త మిర్రర్: ఫిబ్రవరి 16 నారాయణపూర్ మండలం కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర జాతర మహోత్సవానికి విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్,గుత్త ప్రేమ్ చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, గణం అంజయ్య దేవాలయ కమిటీ అధ్యక్షులు సుర పెల్లి కుచేల్, చిలుకూరి శీను, రాచకొండ రమేష్ బాబు, దూసరి వెంకటేష్ గౌడ్, విడ%శీ% సాయి కిషోర్ నేత,చిలువేరు శీను, బద్దుల మురళి, అబ్బానగో ని ముఖేష్, రేవనపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 16(వార్త మిర్రర్):

పేదల ఇళ్ళ ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సీసీ రోడ్లు పోయిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం అన్నారు. శుక్రవారం పినపాక మండలం ఎల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ పినపాక శాసనసభ్యులు వెంకటేశ్వర్లు ఇచ్చిన మాట ప్రకారమే మారుమూల ప్రాంతాలకు సైతం రహదారులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని తెలిపారు. ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్లూరు కాంతారావు, కొప్పుల వర్మ, సాగర్, వీరస్వామి , నాగేశ్వరరావు, సైదులు , గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.



## కొత్త గనులకు పూర్తి సహకారం బొగ్గు ఉత్పత్తి, రవాణాలో సింగరేణి భేష్

మందమర్రి, ఫిబ్రవరి 16: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి సంస్థ పనితీరు సంతృప్తికరంగా ఉందని, సంస్థ అభివృద్ధి కోసం చేపట్టనున్న గనులకు పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమ్రిత్ లాల్ మీనా హామీ ఇచ్చారు. ఈ ఏడాది నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనలో ముందుండటంపై ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సంస్థ సిఅండ్ఎండి ఎన్ బలరామ్, ఇతర డైరెక్టర్లతో కంపెనీ ప్రగతిపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సింగరేణి ప్రస్తుత పనితీరు భవిష్యత్తు ప్రణాళికలపై ఛైర్మన్ ఎన్ బలరామ్ వివరించారు. సింగరేణి ప్రాంతంలోని మూడు బొగ్గు బ్లాకుల కేటాయింపు పద్ధతిలో సింగరేణి సంస్థకే కేటాయించేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే రానున్న కాలంలో చేపట్టనున్న కొత్త గనులకు త్వరితగతిన అనుమతులు లభించేలా చూడాలన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వ శాఖ కార్యదర్శి స్పందిస్తూ నిబంధనలకు లోబడి సింగరేణికి మేలు కలిగే విధంగా తగిన సహకారాన్ని అందిస్తామని, సింగరేణి భవిష్యత్తుకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆయన హామీ ఇచ్చారు. అలాగే సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సోలార్, థర్మల్ ప్రాజెక్టుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. సోలార్ రంగంలో చేపట్టే ప్రాజెక్టులపై కూలంకశంగా తెలుసుకున్నారు. సింగరేణి చేపట్టిన వ్యాపార విస్తరణ చర్యలైన థర్మల్, సోలార్, జియో థర్మల్, ఓబీ నుంచి ఇసుక ఉత్పత్తి, కమర్షియల్ ఇసుక తయారీ తదితర ప్రాజెక్టులపై అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి రూపేందర్ బ్రార్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంతోష్, సంస్థ డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు(ఈఅండ్ఎం), ఎన్ వి కె శ్రీనివాస్ (ఆపరేషన్స్ అండ్ పర్సనల్), జి వెంకటేశ్వర్ రెడ్డి ( ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) జె ఆల్విన్, జీఎం (కో ఆర్డినేషన్) ఎం సురేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో భేటీ హైదరాబాద్ సింగరేణి భవన్ లో సమీక్షా సమావేశం అనంతరం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారిని బొగ్గు శాఖ కార్యదర్శి అమ్రిత్ లాల్ మీనా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఆయన వెంట సింగరేణి సిఅండ్ఎండీ ఎన్ బలరామ్ ఉన్నారు.



## డిండి ఎస్సై ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

డిండి ఫిబ్రవరి 16 వార్త మిర్రర్ :నేరేడు గోమ్ము మండలంలో ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తించి బదిలీపై డిండి మండలంలో బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రాజును డిండి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం శాంతి భద్రతల పరిరక్షణకై పనిచేయాలని, మండలంలో పోలీస్ సేవలను మరింత మెరుగుపరచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచులు జరుపుల లక్ష్మీ తిరుపతి, రామావత్ కిషన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగా గిరీష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గణేష్, కొప్పు బాలకృష్ణ గంగపుత్ర సంఘం గోనబోయినపల్లి, బరపటి వెంకటయ్య, భాధ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు...



## ముమ్మరంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి16 (వార్త మిర్రర్): తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయకుమార్ ఆధ్వర్యంలో వేగవంతంగా కొనసాగుతుంది. నాలుగవ రోజులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం లోని ఐ డి ఓ సి లోని వివిధ జిల్లా విభాగ అధికారులను, కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, భద్రాచలం ప్రాంతాలలోని అధికారులను కలిసి సభ్యత్వం ఇవ్వడం జరిగినది. జిల్లా పరిషత్ సీఈఓ ప్రసన్న రాణి కి, డిప్యూటీ సీఈఓ చంద్రశేఖర రావు కి, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారులకు, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గన్యా కి, జిల్లా వెటర్నరీ అధికారి పురంధర్ కి అడిషనల్ డైరెక్టర్లకు, వెటర్నరీ డాక్టర్లకు, జిల్లా వెనుకబడిన తరగతులు అధికారిని ఈ ఇంద్రాణి కి, జిల్లా సివిల్ సప్లై అధికారి రుక్మిణి దేవి కి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి, కోటయ్య డీఏవో కి, ఇంజనీర్లకు, డి ఆర్ డి ఓ అడిషనల్ డైరెక్టర్ రవి కి, ఎకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాసరావు కి, ఇరిగేషన్ పాల్వంచ సబ్ డివిజన్ డిప్యూటీ ఇంజనీర్ ఎం రాణి కి, ఎలక్షన్ సెల్ ఇన్చార్జి రంగా ప్రసాద్ కి, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి కి, డి ఈ మురళి కి, రాజేష్ ఐ కి, సత్యనారాయణ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కి, లక్ష్మీదేవి పల్లి ఎంపీడీవో, ఎంపీఓ శ్రీనివాసు కి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ స్టాఫ్ కొత్తగూడెం లెక్చరర్లకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల దుమ్ముగూడెం లెక్చరర్లకు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు ప్రొఫెసర్లకు, ఇల్లందు మండల పరిషత్ అధికారులకు, ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లకు, మరియు వివిధ విభాగాల గెజిటెడ్ అధికారులకు సభ్యత నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం కే కనకదుర్గ గారు, ఎండి కాసిం, లైబ్రేరియన్, వెటర్నరీ డాక్టర్ సంతోష్, ఆనంద్ పాల్గొన్నారు.





## అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ యూజర్లకు బిగ్‌షాక్ రీప్లేస్‌మెంట్ కావాలంటే ఇకపై ఇలా చేయాల్సిందే

ఆన్‌లైన్‌లో వస్తువులను ఆర్డర్ చేయడం రోజురోజుకు పెరిగిపోతోంది. ఇంట్లో కూర్చుని కావాల్సిన ప్రోడక్ట్‌ను ఆన్‌లైన్‌లో సులభంగా బుక్ చేసుకుంటున్నారు. టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న కారణంగా ఈకామర్స్ దిగ్గజాలు వినియోగదారులకు మరింతగా దగ్గరవుతున్నారు. వివిధ రకాల ఆఫర్లు, డిస్కొంట్లు అందించడంతో ప్రతి ఒక్కరు ఆన్‌లైన్ సైట్లను అనుసరిస్తున్నారు. మీరు అమెజాన్‌తో పాటు దేశంలోని అతిపెద్ద ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫారమ్ ఫ్లిప్‌కార్ట్ నుండి వస్తువులను కొనుగోలు చేస్తుంటే ఈ వార్త మీకోసమే.అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ యూజర్లకు బిగ్‌షాక్.. రీప్లేస్‌మెంట్ కావాలంటే ఇకపై ఇలా చేయాల్సిందే!న్‌లైన్‌లో వస్తువులను ఆర్డర్ చేయడం రోజురోజుకు పెరిగిపోతోంది. ఇంట్లో కూర్చుని కావాల్సిన ప్రోడక్ట్‌ను ఆన్‌లైన్‌లో సులభంగా బుక్ చేసుకుంటున్నారు. టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న కారణంగా ఈకామర్స్ దిగ్గజాలు వినియోగదారులకు మరింతగా దగ్గరవుతున్నారు. వివిధ రకాల ఆఫర్లు, డిస్కొంట్లు అందించడంతో ప్రతి ఒక్కరు ఆన్‌లైన్ సైట్లను అనుసరిస్తున్నారు. మీరు అమెజాన్‌తో పాటు దేశంలోని అతిపెద్ద ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫారమ్ ఫ్లిప్‌కార్ట్ నుండి వస్తువులను కొనుగోలు చేస్తుంటే ఈ వార్త మీకోసమే. ఈ రెండు ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు వాటి రీప్లేస్‌మెంట్ పాలసీలో పెద్ద మార్పును చేశాయి. మీరు కొనుగోలు చేసిన వస్తువు పాడైతే, మీరు దానిని వెంటనే మార్చలేరు. ఒక వస్తువును కొని దానిని మార్చడం కొంత ప్రాసెస్‌తో కూడుకున్నదిగా ఉండనుంది.అమెజాన్‌తో ఫ్లిప్‌కార్ట్ కీలక మార్పుఅమెజాన్, ఫ్లిప్‌కార్ట్ రెండూ తమ డిజిటల్ రీప్లేస్‌మెంట్ విధానాన్ని మార్చుకున్నాయి. ఈ కంపెనీలు 7 రోజుల్లో వస్తువుల మార్పిడి పథకాన్ని నిలిపివేసాయి. గతంలో ఈ కంపెనీలు దెబ్బతిన్న లేదా నాసిరకం వస్తువులను భర్తీ చేయడానికి అనుమతించేవి. బదులుగా అమెజాన్ ఫ్లిప్‌కార్ట్ ఇప్పుడు సేవా కేంద్రాలకు మార్గం చూపింది. మీరు దెబ్బతిన్న వస్తువును మార్చాలనుకుంటే మీరు సేవా కేంద్రాన్ని సందర్శించి అక్కడ వస్తువును ఇవ్వాలి. ఆ తర్వాత కొత్త ప్రోడక్ట్ వచ్చే వరకు ఈ సర్వీస్ సెంటర్లను సందర్శించాల్సి ఉంటుంది.పొరపాటున ఎవరైనా మీకు డబ్బు పంపించారా? జాగ్రత్తకస్టమర్లు ఇది వరకు ఇంట్లో కూర్చొని వస్తువులను మార్పిడి చేసుకునే సదుపాయాన్ని పొందేవారు. అమెజాన్‌తో పాటు ఫ్లిప్‌కార్ట్ ఈ నియమాన్ని మార్చడంతో ఇది కస్టమర్ సేవపై పెద్ద ప్రభావం చూపుతుంది. ఈ రెండు కంపెనీలు తమ ప్లాట్‌ఫారమ్‌లను 7 రోజుల రీప్లేస్‌మెంట్ నుండి 7 రోజుల సర్వీస్ సెంటర్ రీప్లేస్‌మెంట్‌కి మార్చాయి. దీని వల్ల కస్టమర్లకు కొంత కష్టంగా మారే అవకాశం ఉంది.మీరు అమెజాన్,



## పట్టణంలో జోరందుకున్న బెల్లం విక్రయాలు

### భక్తులతో కిటకిటలాడుతున్న దుకాణాలు

మందమర్రి ఫిబ్రవరి 16: వార్త మిర్రర్ ప్రతినిధిరెండేళ్లకోసారి వచ్చే సమ్మక్క - సారలమ్మ వనదేవతల జాతరను పురస్కరించుకొని భక్తులు వన దేవతలకు ప్రీతి పాత్రమైన నిలువెత్తు బంగారం(బెల్లం) తూకం వేయించి అమ్మవార్లకు మొక్కులు తీర్చుకుంటున్నారు.గత 15 రోజులుగా పట్టణంతో పాటు కోల్ బెల్ట్ ప్రాంతాలైన బెల్లంపల్లి మందమర్రి రామకృష్ణాపూర్ శ్రీరాంపూర్ తదితర ప్రాంతాల్లో బెల్లం కొనుగోలుదారులతో దుకాణాలు కిటకిటలాడు తున్నాయి. రెండేళ్ల కోసారి వచ్చే జాతరను పురస్కరించుకొని అమ్మవార్ల మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో బెల్లం తూకాలతో కోల్ బెల్ట్ ప్రాంతాల్లోని దుకాణాలు కల లాడుతున్నాయి.మాఘ శుద్ధ పౌర్ణమికు ముందు అమ్మ వార్లకు ఎత్తు బెల్లాలను సమర్పించి జంతు బలులతో పూజలు నిర్వహించిన అనంతరం పౌర్ణిమ రోజు జరిగే జాతరకు తరలి వెళ్ళి వనదేవత లకు మొక్కులు తీర్చుకుంటారు.వన దేవతలను. దర్శించుకునేందుకు భక్తులు ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు తరలి వెళ్లనుండగా అంత దూరం వెళ్లలేని వారు స్థానికంగా నిర్వహించే జాతరకు తరలి వెళ్ళి వనదేవత లను దర్శినుకుంటారు.ఎదిమైనప్పటికి వన దేవతల జాతర కోసం అమ్మవార్లకు నిలువెత్తు బంగారం ( బెల్లం) లతో మొక్కులు తీర్చుకావడంతో బెల్లం అమ్మకాలతో దుకాణాలు కళకళ లాడుతున్నాయి.మాంసం ఆమ్మకాలు సైతం......వన దేవతల జాతరలో జంతు బలి తప్పని సరి కావడంతో మాంసం దుకాణాలు కలలాడుతున్నయి.రెండేళ్లకోసారి వచ్చే సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తులు ఖర్చుకు వెనుకాడకుండా మేకలు, కోళ్ళ తో అమ్మవార్లకు మొక్కులు చెల్లించు కొంటున్నారు.

## బొల్లారం లో తాగునీటి పరిష్కారం కోసం సొంత ఖర్చులతో బోర్లు వేయించిన మాజీ సర్పంచ్



చందంపేట ఫిబ్రవరి 16 వార్త మిర్రర్ తాగునీటి పరిష్కారం కోసం తన సొంత ఖర్చులతో గ్రామంలో బోర్లు వేయించిన బొల్లారం మాజీ సర్పంచ్ పార్వతి మకట్ లాల్ నాయక్. చందంపేట మండలం బొల్లారం పట్టి గ్రామపంచాయతీలో వేసవికాలం రాకమునుపే నీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలకు ట్యాంకర్లతో ఇంటింటికి నీటి సరఫరా ఏర్పాటు చేస్తున్నరు. వేసవికాలం రాకమునుపే గ్రామంలో ఇలాంటి నీటి ఎద్దడి కొరత ఉందని గ్రామ ప్రజలు ఇబ్బందులు పడకుండా గ్రామ మాజీ సర్పంచ్ నేనావత్ పార్వతీ మకట్లాల్ నాయక్ శుక్రవారం నాడు గ్రామంలో తన సొంత ఖర్చులతో రెండు బోర్లను వేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వేయించిన రెండు బోర్లు నేటితో పుష్కలంగా పడ్డాయని వారన్నారు. గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో గ్రామంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారు తెలిపారు. గ్రామంలో నీటి సరఫరా సరిగ్గా లేకపోవడంతో రోజురోజుకి నేటి ఎద్దడి కొలత తీవ్రమవుతుందన్న ఆలోచనతో బోర్లు వేయించడం జరిగిందని వారు తెలిపారు. వచ్చే వేసవి కార్యదర్శ ప్రజలు ఎటువంటి నీటి కొరత ఉండకుండా తన సొంత ఖర్చులతో బోర్లు వేయించడం జరిగిందని ఆ బోర్లలో కూడా నీరు ఎక్కువగా రావడంతో గ్రామంలో ప్రజలు ఆనందంతో ఉన్నారని వారు తెలిపారు...

# తెలంగాణలో బీజేపీ-బీఆర్ఎస్ చేతులు కలపబోతున్నాయా

### సార్వత్రిక ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయా?

### బీజేపీతో పొత్తుకు సంబంధించి

### గులాబీ దళపతి కేసీఆర్ ఇప్పటికే ఇండికేషన్స్ ఇచ్చారా?

### పొలిటికల్ సర్కిల్‌లో అవుననే సమాధానం బలంగా వినిపిస్తోంది

యాదాద్రి వార్తా మిర్రర్ ప్రతినిధితెలంగాణలో గత కొద్ది రోజులుగా బీఆర్ఎస్-బీజేపీ పొత్తు వ్యవహారంపై తెలంగాణలో హాట్ హాట్ డిస్కషన్ నడుస్తోంది. గులాబీ పార్టీ కీలక నేతలు సైతం ఇదే విషయంపై తమ కేడర్‌కు ఇండికేషన్స్ ఇస్తున్నారట. దీంతో ఎన్నికల ముంగిట.. ఈ అంశం ప్రధానాంశంగా మారింది. మరి ఈ పొత్తు వ్యవహారంలో ఎంత విషయం ఉందో ఈ కథనంలో తెలుసుకుందాం.. సర్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కర్ణంలో తెలంగాణ రాజకీయాలే కాదు దేశ రాజకీయాలు కూడా మారిపోతున్నాయి. ఇప్పటివరకు ఉప్పు ,నిప్పులా ఉన్న బిజెపి- బిఆర్ఎస్ పార్టీలు మిత్రపక్షాలుగా మారనున్నాయని టాక్ బలంగా వినిపిస్తుంది బిజెపితో పొత్తు కోసం బిఆర్ఎస్ అడుగులు వేస్తుందని సమాచారం, లోక్సభ ఎన్నికల నేపథ్యంలో కమలం పార్టీతో గులాబీ దళపతి జట్టు కట్టేందుకు సిద్ధమయ్యారట, ఈ పొత్తు వ్యవహారాలు ఢిల్లీ స్థాయిలో చర్చలు జరుగుతున్నాయంట ,అదే విషయమై పార్టీ నేతలకు కేసీఆర్ ఇప్పటికే ఇండికేషన్ ఇచ్చారట, ఇటీవల జరిగిన పార్టీ కీలక నేతల సమావేశంలోనూ పొత్తుల ఆశయాన్ని కేసీఆర్ ప్రస్తావించారట, త్వరలో పొత్తు పై క్లారిటీ రాబోతుందని సమాచారం. బిజెపితో పొత్తు ఉంటుందని మెజారిటీ ఎమ్మెల్యేలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు, మరికొద్ది రోజుల్లో బిఆర్ఎస్- బిజెపి పొత్తుపై క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తుంది.! వేచి చూద్దాం రాజకీయ సమీకరణలు ఎలా ఉంటాయో తెలంగాణలో







## స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను సందర్శించిన జిఎం మనోహర్

మందమర్రి, ఫిబ్రవరి 16 : వార్త మిర్రర్ ప్రతినిధి ఏరియాలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను శుక్రవారం ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ సందర్శించి, జరుగుతున్న పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలను సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఫిబ్రవరి 19 న ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏజీఎం ఈఅండ్ఎం నాగరాజు, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సివిల్ డీజీఎం శ్రీనివాసులు, ఎస్ఇఇఅండ్ ఎం ఏరియా వర్క్ షాప్ ఎం నాగరాజు నాయక్, ఎమ్.వి.టి.సి మేనేజర్ శంకర్, సిమ్టార్స్ ఎస్ఓఎం విజయ్ కుమార్, సివిల్ ఎస్ఈ జయప్రకాష్, పాల్గొన్నారు.